epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుక.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM
సంపుటి: 19 | సంచిక: 90 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 21 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- బీజేపీ కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాయలంలో బాధ్యతల స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బీజేపీలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం

4






దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణణ రైజిం గ్ బృందం మొదటి రోజు బిజీ బిజీగా గడిపింది. మంగళవారం ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారాలపై విస్తృతంగా చర్చిం చారు. ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, డీప్‌టెక్ ఇన్నోవేషన్‌తో పాటు హెల్త్ టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఎరో స్పేస్ వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వడంతో పాటు భాగస్వా మ్యం పంచుకోవడానికి అంగీకారం తెలిపింది. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యం

## దావోస్‌లో బడా కంపెనీలతో సీఎం చర్చలు

- తెలంగాణతో భాగస్వామ్యానికి గూగుల్ ఆసక్తి
- భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి యూఏఈ తోడ్పాటు
- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ
- దావోస్‌లో తెలంగాణ బృందం బిజీ

**హైదరాబాద్, జనవరి 20:** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్-2026) సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం తొలిరోజే సత్తా చాటింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలు, వివిధ దేశాల మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తూ తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరిస్తున్నారు. 'తెలంగాణ రైజింగ్' నినాదంతో సాగుతున్న ఈ పర్యటనలో మొదటి రోజే పలు కీలక ఒప్పందాలకు పునాది పడింది. గూగుల్, యూనిలీవర్, ఫిలిప్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో పాటు యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలప్రదమయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ టెక్, స్కిల్ డెవలప్‌మెంట్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కీలక రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక సహకారం అందించేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. సీఎం వెంట మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి

మిగతా 2 లో

## మెట్రో ఫేజ్ 2 కోసం నిరంతర సంప్రదింపులు

కిషన్‌రెడ్డికి లేఖలో సీఎం విజ్ఞప్తి

2



## సింగరేణి అవినీతిలో వారిది సమాన వాటా



- దానిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకున్నవి
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ చేయించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్

3

## యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు



- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశం

2

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్‌ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలన్నారు.

## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

3




## సిట్టు.. లట్టు.. పొట్టుకు భయపడం

సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం

ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



3

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్



## పెట్టుబడులకు గమ్యస్థానం ఇండియా

### దావోస్‌లో ఇండియా లాంజ్ ప్రారంభంలో చంద్రబాబు

**దావోస్ :** భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందుతోందని ఏపీ నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే భారత్ ఇప్పుడు పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన గమ్యస్థానమని పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇండియా లాంజ్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తి చాటేలా టీమ్ ఇండియాగా అంతా కలిసి పనిచేద్దామని వివిధ రాష్ట్రాల

మిగతా 5 లో

## పెట్టుబడులకు ఏపీ అతిపెద్ద మార్కెట్



**అమరావతి :** రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు

మిగతా 5 లో

## ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్





## చలాన్ల వసూళ్ల కోసం వేధించవద్దు

**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 20:** వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వసూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కాగా.. గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఈ-చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదిక ద్వారా వెల్లడైంది. కొద్దిరోజుల క్రితం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ పేరుతో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు చలానాలు వేయగానే.. వారి బ్యాంకు ఖాతా నుంచి ఆ మొత్తం ఆటోమెటిక్‌గా చెల్లింపు జరిగిపోయేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరముందని చెప్పారు.

## భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొన్న కంటెయినర్ • ప్రమాదంలో నలుగురు దుర్మరణం**



**నిర్మల్, జనవరి 20:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు- కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. మృతులు నిర్మల్ జిల్లా కుబేర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది. మృతుల్ని బాబన్న, భోజ రాం పటేల్, రాజన్న, వికాస్‌గా గుర్తించారు. ఈ నలుగురు హైదరాబాద్ నుంచి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు ప్రాథమిక సమాచారం. ఈ ఘటనతో రోడ్డుపై రాకపోకలకు ఆటంకం కలిగింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

**ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం**

**హైదరాబాద్, జనవరి 20:** ఇంటర్ వార్షిక పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది. ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. ఇంటర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ నెల 23న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్, 24న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగబోతున్నాయి. ఇవి ముగిసిన తర్వాత ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రానున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన టెట్

**30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 20 :** తెలంగాణలో టెట్ ప్రశాంతంగా ముగిసాయి.. జనవరి 3న ప్రారంభమైన టెట్ పరీక్షలు జనవరి 20 వరకు జరిగాయి. ఈ సందర్భంగా టెట్ కన్వీనర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని.. జనవరి 30న టెట్ పేర్క్షలకు సంబందించిన కీ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈసారి టెట్ పరీక్షకు మొత్తం 82.09 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రకటించారు టెట్ కన్వీనర్. టెట్ పేపర్-1, 2లకు కలిపి మొత్తం రెండు లక్షల 38 వేల మంది దరఖాస్తు చేసుకోగా..82.9 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. ఈసారి ఇన్ సర్వీసు టీచర్లు 71 వేల 670 మంది టెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ తప్పనిసరి అంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన క్రమంలో ఈసారి భారీ సంఖ్యలో పోటీ నెలకొంది. టెట్ ఫలితాలు ఫిబ్రవరి 10 నుంచి 16 తేదీల మధ్య విడుదలవుతాయని తెలుస్తోంది.

## అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ట్రావెల్స్ బస్సు

**12మంది ప్రయాణికులకు గాయాలు**

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 20:** రాజమండ్రి నుంచి హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్స్ స్లీపర్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గట్టుగూడెం వద్ద ఈ ప్రమాదం జరిగింది. బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. బస్సు అశ్వారావుపేట దాటి సుమారు 20 కిలోమీటర్లు వెళ్లిన తర్వాత గట్టుగూడెం వద్ద బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను పోలీసు వాహనాలు, అంబులెన్సుల ద్వారా సమీప ఆస్పత్రికి తరలించారు.

# పెట్టుబడులే లక్ష్యంగా..

మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస్ రెడ్డి పలువురు అధికారులతో కూడిన బృందం బిజీబిజీగా గడిపింది.

**ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీతో కీలక భేటీ**

సీఎం రేవంత్ రెడ్డి ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ అథారిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పుల రంగాల్లో ఇన్నోవేషన్ స్టార్టప్‌లకు సహకారం అందించడంపై చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌టెక్, హెల్త్ టెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లకు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ప్రకటించింది. త్వరలో ఇజ్రాయెల్ స్టార్టప్‌లతో కలిసి తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించేందుకు ఒప్పందం కుదిరింది.

**ఫ్యూచర్ సిటీకి యూఏఈ బాసట**

హైదరాబాద్ శివార్లలో తలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం తమ సహకారం అందిస్తుందని ఆ దేశ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీ తెలిపారు. నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టులో ఏఐ, విద్య, ఆరోగ్యం వంటి జోన్ల ఏర్పాటుపై సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ఇరు ప్రభుత్వాల అధికారులతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**స్కిల్ యూనివర్సిటీలో సౌదీ 'ఎక్స్‌పర్టైజ్' భాగస్వామ్యం**

సౌదీ అరేబియాకు చెందిన పారిశ్రామిక సంస్థ 'ఎక్స్‌పర్టైజ్' తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో చేతులు కలిపేందుకు ఆసక్తి చూపింది. ఆ సంస్థ సీఈఓ మొహమ్మద్ ఆశిఫ్ సీఎంతో భేటీ అయ్యారు. ఏటా తమకు అవసరమైన 5 వేల మంది నిపుణులను స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఎంపిక చేసుకునేందుకు, వారికి శిక్షణ ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. పెట్రో కెమికల్స్, ఆయిల్, గ్యాస్ రంగాల్లో అవసరమైన శిక్షణను అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది.

**ఏఐ, హెల్త్ టెక్‌లో ఫిలిప్స్ ఆసక్తి**

ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ రాయల్ ఫిలిప్స్.. తెలంగాణలో ఏఐ ఆధారిత ఆరోగ్య సేవల విస్తరణకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌లో 'నాలెడ్జ్ హబ్' ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఫిలిప్స్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విల్లెమ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని, నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు ఇదే సరైన సమయమని మంత్రి శ్రీధర్ బాబు వారిని కోరారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీని ఫిలిప్స్ బృందం ప్రశంసించింది.

**గూగుల్ గ్లోబల్ ప్రెసిడెంట్‌తో చర్చలు**

గూగుల్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో



సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయ రంగంలో ఏఐ వినియోగం, వాతావరణ మార్పుల వంటి అంశాల్లో తెలంగాణ ప్రభుత్వానికి సాంకేతిక సహకారం అందించేందుకు గూగుల్ అంగీకరించింది. కోర్ సిటీని కాలుష్య రహితంగా మార్చేందుకు, రైతుల సమస్యల పరిష్కారానికి గూగుల్ టెక్నాలజీని ఉపయోగించుకోనున్నారు.

**హైదరాబాద్‌లో యూనిలీవర్ జీసీసీ?**

కన్స్యూమర్ గూడ్స్ దిగ్గజం యూనిలీవర్ సంస్థ హైదరాబాద్‌లో తమ 'గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్' (జీసీసీ) ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. ఆ సంస్థ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెమ్ ఉయిజెన్‌తో జరిగిన భేటీలో సీఎం రేవంత్ ఈ ప్రతిపాదన ఉంచారు. హైదరాబాద్ ఇప్పటికే మెక్‌డొనాల్డ్స్, పెప్సీకో వంటి సంస్థల జీసీసీలకు కేంద్రంగా ఉందని, యూనిలీవర్ రాకకు అన్ని రకాల అనుమతులు వేగంగా ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిపై సంస్థ సానుకూలంగా స్పందించింది.

# మెట్రో ఫేజ్ 2 కోసం నిరంతర సంప్రదింపులు

- కిషన్‌రెడ్డికి లేఖలో సీఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20:** హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 ప్రాజెక్టు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి మంగళవారం సీఎం లేఖ రాశారు. కేంద్ర గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో ఇటీవల జరిగిన సమావేశం నేపథ్యంలో, మెట్రో ఫేజ్2 కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన అన్ని ప్రక్రియలను ఇప్పటికే ప్రారంభించినట్లు సీఎం తన లేఖలో వివరించారు. జనవరి



15న కిషన్ రెడ్డి రాసిన లేఖను ప్రస్తావిస్తూ, మెట్రో ఫేజ్ 2 నిర్మాణానికి సంబంధించి కేంద్రం నుంచి ఇద్దరు అధికారులు, రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారులు ఉండే సంయుక్త కమిటీ ఏర్పాటు విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఈ కమిటీలో రాష్ట్ర తరఫున అధికారుల నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఇప్పటికే కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్2 ప్రాజెక్టుకు త్వరితగతిన ఆమోదం లభించేలా తన పలుకుబడిని ఉపయోగించాలని కిషన్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కీలక ప్రాజెక్టును వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని లేఖలో స్పష్టం చేశారు.

# యూరియా యాప్‌పై కేంద్రం ప్రశంసలు

- ఖరీఫ్ కల్లా అన్ని జిల్లాలలో యాప్ సేవలు అమలు
- ఆర్గానిక్ పంటలకు సర్టిఫికేషన్ ఇచ్చేలా త్వరలో యాప్
- అన్ని కమిటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి
- మంత్రి తుమ్మల ఆదేశం



**హైదరాబాద్,జనవరి 20 :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్‌ను కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ అభినందించిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. వచ్చే ఖరీఫ్ కల్లా ఈ యాప్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తేవాలని అన్నారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేషన్ మరియు హార్టికల్చర్ శాఖల పురోగతిపై వ్యవసాయశాఖ సెక్రటరి మరియు ఆయా శాఖల డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం మరియు తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నప్పటికి, మార్కెట్లో నకిలీ ఆర్గానిక్ లేబుల్లతో నకిలీ ఉత్పత్తులు చలామణీ అవుతున్నందున నిజమైన ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు నష్టం చేకూరుతుందని మంత్రిగారు అన్నారు. ఇందుకోసం వ్యవసాయశాఖ ఆర్గానిక్ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇచ్చే విధంగా ఒక యాప్ తీసుకురానుందని అన్నారు. ఈ యాప్ ద్వారా కొనుగోలుదారు తాను కొనబోయే ఉత్పత్తి ఎక్కడ, ఏ రైతు, ఎలా పండించాడో తెలుసుకుంటాడని అన్నారు. అదేవిధంగా అగ్రివర్సిటీలలోని ఖాళీ ప్రదేశాలలో ఆర్గానికి పంటలు పండించి, అక్కడే స్టాల్స్ పెట్టి అమ్మినట్లైతే రైతులు ఆర్గానిక్ పంటలవైపు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. రైతులకు కావాల్సిన యంత్రాలు మార్కెట్ ధరలకే లభించేలా, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నేరుగా రైతులకు చేరేలా నిబంధనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని, కేంద్రం నుంచి వచ్చే ఒక్క పైసా కూడా వృథాగా తిరిగి వెళ్లకూడదని అధికారులకు సూచించారు. చ్చే ఖరీఫ్ నాటికి పెద్దమొత్తంలో యూరియా బఫర్ స్టాక్‌లను నిల్వలో ఉంచుకోవాలని, భవిష్యత్తులో యూరియా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, రైల్వే రేక్ పాయింట్లను కూడా ఎరువుల పంపిణీకి తగ్గట్లుగా ఉండేలా, మరికొన్ని రైల్వే రేక్ పాయింట్లను అదనంగా ఏర్పాటు చేసేవిధంగా రైల్వే అధికారులను కోరాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే సన్నాలకు బోనస్ ఇస్తున్నందున, పంటకాలానికి అనుగుణంగా వ్యవసాయశాఖ ద్వారా సన్న వడ్లలో మేలైన వంగడాలను సూచించాలని, రైతులు అట్టి రకాలను ఉత్పత్తి చేసి మంచిధర పొందేటట్లు చూడాలని అన్నారు. అధికశాతం కచ్చితత్వంతో శాటిలైట్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంటల శాటిలైట్ మ్యాపింగ్ డేటా రావాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో కేంద్రం ఇచ్చిన లక్ష్యానికి రెట్టింపు ఎ÷-లాంటేషన్ జరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి అన్నారు. తక్కువ పురోగతి ఉన్న ఆయిల్ పామ్ కంపెనీలను రద్దు చేసి, వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు గాని, వేరే ఇతర కంపెనీలకు కేటాయించాలన్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా కూరగాయల సాగును ప్రోత్సహించాలని, కూరగాయల సాగులో విజయవంతం అయిన రైతులను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఇతర రైతులతో మాట్లాడించాలి. గ్రామాలలోనే కాకుండా పట్టణాలలో కూడా అందుబాటులో ఉన్న స్థలాలలో మరియు టెర్రస్ ల మీద కూరగాయలు పండించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ల్గ÷తులకోసం డిపార్ట్‌మెంట్లలో గాని, యూనివర్సిటీలలో గాని మరియు కార్పోరేషన్లలో గాని ఏర్పాటు చేసే ప్రతి కమిటీలలో అధికారులతో పాటు రైతుల ప్రాతినిధ్యం వహించేలా కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా కమటీలలో రైతుల ప్రాతినిధ్యం ఉన్నట్లైతే రైతుల అవకాశాలు, అవసరాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవచ్చని అన్నారు. రైతు వేదికల దగ్గర సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. డిపార్ట్‌మెంట్లకు సంబంధించి ఉన్న ఖాళీ ప్రదేశాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, ఉత్పత్తి అయి మిగిలిన కరెంట్ ను గ్రిడ్ కు అమ్ముకొవచ్చని అన్నారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా రెండు రైతువేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయగా, నెలకు 400 యూనిట్ల వరకు మిగులు కరెంట్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, ఊంఅం ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సినిమా టికెట్ రేట్లు పెంపుదలపై హైకోర్టు ఆగ్రహం

**హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి నోటీసులు**

**హైదరాబాద్, జనవరి 20:** సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు సుమోటో కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. గత ఆదేశాలను ధిక్కరిస్తూ మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి ధరలు పెంచుతూ ఉత్తర్వులు ఇవ్వడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వ్యవహారంపై దాఖలైన పిటిషన్ పై అడ్వకేట్ విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. హోంశాఖ అధికారులు గత ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని వాదించారు. మన శంకర వరప్రసాద్ సినిమా టికెట్ల రేట్లు పెంచిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకురాకుండా దాచిపెట్టారంటూ పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ క్రమంలోనే సీవీ ఆనంద్‌కు హైకోర్టు కంటెంప్ట్ నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ సినిమాస్ రెగ్యులేషన్ యాక్ట్-1955 ప్రకారమే ధరల నిర్ణయాలు తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఏ సినిమాకైనా టికెట్ ధరల పెంపు నిర్ణయం తీసుకునేటప్పుడు 90 రోజుల ముందే ప్రకటించాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా మళ్లీ ఇలాంటి ఉ




త్తర్వులు జారీ చేయొద్దని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది.

# సింగరేణి అవినీతిలో వారిది సమాన వాటా

- దానిని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకున్నవి
- నైనీ బ్లాక్ వివాదం మీడియాలో వచ్చిన తరవాతే రద్దు
- ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ చేయించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్



**న్యూఢిల్లీ, జనవరి 20 :** సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లది సమాన పాత్ర ఉందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగరేణిలోని నైని బ్లాక్ వివాదంపై సీబీఐ లేదంటే ఏదైనా సంస్థతో దర్యాప్తు జరపాలన్నారు. ఇది ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య జరిగిన గొడవల వలనే బయటకు వచ్చింది. మీడియాలో వచ్చిన తర్వాతే నైని బ్లాక్ టెండర్లు రద్దు చేశారు. అంతకు ముందు టెండర్లు ఎందుకు రద్దు చేయలేదో భట్టి బయట పెట్టాలని ఆయన అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. నైని బ్లాక్ వ్యవహారంలో పారదర్శకత లేదు. సింగరేణి అవినీతిలో బీఆర్ఎస్ పాత్ర ఉంది. రాష్ట్రమంతా నైని కోల్ బ్లాక్ గురించి మాట్లాడుతున్నారు. సింగరేణిలో ఎప్పుడూ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటా అధికంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి లాభాల్లో ఉంది. నైని కోల్ బ్లాక్ అంశంతో సీఎం, డిప్యూటీ సీఎం మధ్య వివాదాలు బయటపడ్డాయి. మంత్రులు బంధువులకు కోల్ బ్లాక్ కేటాయించే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డికి లేఖ రాసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. బీఆర్ఎస్ సుద్ద పూసేమీ కాదు. నైని బ్లాక్‌లో ఎవరికి ఎంత ముట్టిందో చెప్పాలి. సింగరేణిలో కమిషన్ కింద కోట్లు సంపాదిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రుల మధ్య తగాదాలు అవుతున్నాయి. వారి వారి బంధువులకు కాంట్రాక్టులకు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు. హరీష్ రావుకు ఒకటే చెప్తున్నా.. సుద్దపూస మాటలు మాట్లాడొద్దు. రాష్ట్రాన్ని మొదట భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్.. దాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోంది. సింగరేణి ఉద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో సిట్, ఇతర దర్యాప్తు సంస్థలు కూడా ఉన్నాయి. వాటితో కూడా విచారణ జరిపించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల అవినీతి, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై కూడా అవినీతి విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ కేసులో చాలా మంది అధికారులను అరెస్ట్ చేసినా.. రాజకీయ నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదు. తెలంగాణలో సింగరేణి సంస్థను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తన సొంత ఆస్తిలా వాడుకుందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని బీజేపీ నేత రామచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, పశ్చిమ బెంగాల్ తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీలో ఎటువంటి విబేధాలు లేవని, 'టీమ్ బీజేపీ తెలంగాణ'గా తామంతా ఐక్యంగా ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.



## జాతీయగీతాలపనకు నిరాకరణ

### తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్

**చెన్నై, జనవరి 20:** తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరగా అందుకు నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్‌భవన్ వెల్లడించింది.

## నటుడు అక్షయ్ ఖన్నాకు తప్పిన ప్రమాదం

**ముంబై, జనవరి 20:** బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ వాహనానికి సోమవారం రాత్రి భారీ ప్రమాదం జరిగింది. అక్షయ్ కుమార్, ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా విదేశీ పర్యటన నుంచి తిరిగి వస్తుండగా కాన్వాయ్‌లోని ఒక ఎస్కార్ట్ వాహనాన్ని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతినగా, ఆటో డ్రైవర్‌తో పాటు ఒక ప్రయాణికుడికి గాయాలయ్యాయి. అక్షయ్, ట్వింకిల్ ప్రయాణిస్తున్న కారుకి స్వల్పంగా దెబ్బ తగిలినప్పటికీ.. వారిద్దరూ సురక్షితంగా ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం ముంబై జుహూ ప్రాంతంలో వేగంగా వచ్చిన ఒక మెర్సిడెస్ కారు ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఆ ఆటో అదుపు తప్పి రోడ్డుకు అవతలివైపు ప్రయాణిస్తున్న అక్షయ్ ఎస్కార్ట్ కారును ఢీకొట్టినట్లు సమాచారం.

# మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



## మహిళలకు ఉచిత ప్రయాణం యధాతథం

### 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు ● రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జనవరి20 :** మేడారం జాతరకు రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి 4వేల బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేడారానికి వెళ్లే మహిళలకు సైతం ఉచిత ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రవాణా శాఖ నుంచి 10, 441 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకు ఆర్టీసీ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఆర్టీసీ ఈడీలు, ఆర్ఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మేడారం విధుల్లో 7వేల మంది డ్రైవర్లు - 18 మంది కండక్టర్లు, 800 మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 28వ తేదీ నుంచి 1వ తేదీ వరకు స్పెషల్ బస్సులు నడుపుతామని చెప్పుకొచ్చారు. మేడారం వెళ్లేటప్పుడు బస్సులు నిండుతాయని... వచ్చేటప్పుడు ఖాళీగా బస్సులు వస్తాయని తెలిపారు. వన్ వేలో బస్సులు ఖాళీగా వెళ్తాయి కాబట్టి... రెగ్యులర్ ఛార్జీల కంటే 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మేడారంలో 50ఎకరాల్లో వెయ్యి బస్సులు నిలిపేలా తాత్కాలిక బస్ షెల్టర్స్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. నిమిషానికి నాలుగు బస్సులు వెళ్లేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. బస్ షెల్టర్ల వద్ద 9 కిలోమీటర్ల మేర 50 క్యూ లైన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. బస్టాండ్స్‌లో క్లోజ్డ్ సర్క్యూట్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. వీటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సిట్టు..లట్టు..పొట్టుకు భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, జనవరి 20:** కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు. నోటీసులు వస్తే పారిపోమని.. ఎన్ని విచారణలు అయినా ఎదుర్కొంటామన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం సమైక్య రాష్ట్రంలో ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేసులు పెడుతున్నారని.. కేసులు, అరెస్టులు మాకు కొత్తేమి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మారిందని.. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సింగరేణిలో వేల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరతీశాడని.. ఈ స్కామ్‌ను బట్టబయలు చేసినందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారు.. ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. దమ్ముంటే నన్ను విచారణ చేసినప్పుడు తీసిన వీడియో బైట పెట్టాలని.. అంతే కానీ చిల్లర లీకులు ఇవ్వొద్దని అన్నారు. ఇది లీకుల ప్రభుత్వం, స్కాముల ప్రభుత్వమని విమర్శలు గుప్పించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు ముందే ఉన్నాయన్నారు. ఇదిలావుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దాదాపు 7 గంటల పాటు సిట్ అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. విచారణ ముగిసిన తర్వాత జూబ్లీహిల్స్ పీఎస్ నుంచి నేరుగా ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.



# ఫోన్ ట్యాపింగ్ దోషులకు శిక్ష తప్పదు

### చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు

### కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పీసీసీ చీఫ్

**కామారెడ్డి, జనవరి 20 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. తన ఫోన్, షబ్బీర్ అలీ సహా చాలామంది ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహేష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలపై రాజకీయ వేధింపులకు పాల్పడే ఉద్దేశం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చట్టం తన పని తాను చేసుకుపోతుందని తెలిపారు. అలాగే బీజేపీపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. రాముడి, హిందు దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని.. ఎక్కడ ఎన్నికలు వచ్చిన అక్కడ హిందు, ముస్లింలకు బీజేపీ గొడవలు పెడుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసమే బీజేపీ నాయకులు జైశ్రీరాం అంటున్నారని విమర్శించారు. తనకు ఓటేసి గెలిపించిన ప్రజల కష్ట సుఖలను గాలికి వదిలేసి కేవలం ఓట్ల కోసమే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పని చేస్తున్నాడని దుయ్యబట్టారు. నిరుపేద ప్రజలకు ఉపాధిని కల్పించాలనే సదుద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం కరెక్ట్ కాదన్నారు. గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ జనవరి 26 తరువాత ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ సర్కార్ పని చేస్తోందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ గొప్ప పార్టీ అని.. అలాంటి పార్టీలో ఉండటం అదృష్టమని అన్నారు. కార్యకర్తల కృషి వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్భందలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కృషి చేశారని కొనియాడారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని.. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, ప్రతి గ్రామంలో సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలనలో సర్పంచులదే మూడో స్థానమన్నారు.

## వేధింపుల కేసులు మీకు అలవాటు

### మీ హయాంలో నేనూ బాధితుడినే

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బల్మూరి వెంకట్




**హైదరాబాద్, జనవరి 20:** బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ నేతలపై అనేక వేధింపు కేసులు పెట్టిన విషయం మరిచనట్లు ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కోసం హరీశ్‌రావు అవయవాలు దానం చేసినట్లు.. బామ్మర్ది పోయి బావను పరామర్శిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అత్యధికంగా కేసులు పెట్టి తనను ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు. 'గాంధీ భవన్ లోపలికి వచ్చి అర్ధరాత్రి నన్ను అరెస్ట్ చేశారు. నా కుటుంబ సభ్యులు సహా మా వాచ్‌మెన్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు. రేవంత్ రెడ్డిపై డ్రోన్ కేసు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టలేదా? గత ప్రభుత్వంలో ఎథికల్ హ్యాకర్‌ను ట్రైనింగ్ కోసం బయటి దేశాలకు పంపారా? లేదా.? నేను ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేస్తా, మీరూ వచ్చి ప్రమాణం చేస్తారా?' అని ఎమ్మెల్సీ వెంకట్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలకు బల్మూరి కౌంటర్ ఇస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తంలో స్కామ్‌లే అని కేటీఆర్ అంటున్నారని.. ఆధారాలుంటే బయటపెట్టాలని ఛాలెంజ్ చేశారు. కల్వకుంట్ల కుటుంబ గూడుపుఠానీలో కవిత భాగస్వామి అని.. అందుకే ఆమెను బయటకు పంపారన్నారు. కేటీఆర్ పదే పదే సృజన్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారని.. ఆయన చెప్తున్న సృజన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అల్లుడేనని బల్మూరి వివరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి వెంకట్ మాట్లాడుతూ.. చక్రధర్ గౌడ్ వేసిన కేసును సుప్రీంకోర్టు కొట్టేసిందని.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు దానికి సంబంధం లేదన్నారు. ఏ విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 'లోపల జరుగుతున్న విచారణ మీకు ఎలా తెలుసు? మీకు ఎవరైనా కోవర్టులు ఉన్నారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ బల్మూరి.



సంపాదకీయం

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం!

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.




# భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి తోడ్పాటు

- బీజేపీ కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాయలంలో బాధ్యతల స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బీజేపీలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం



**న్యూఢిల్లీ, జనవరి 20:** భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు హాజరయ్యారు. నితిన్ నబిన్ ఎన్నికైనట్లు ప త్రాన్ని కె.లక్ష్మణ్ అందచేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. భారత్ మాతాకీ జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ఆయన.. 'ముందుగా మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఒక సాధారణ కార్యకర్తనైన నన్ను పార్టీలోనే అత్యంత ఉన్నతమైన పదవికి చేరేలా చేశారు. నేను మీకు తలవంచి నమస్కరిస్తున్నాను' అని అన్నారు.జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా.. ప్రధాని మోదీపై ప్రశంసల జల్లులు కురిపించారు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోదీ నిరంతరంగా దేశం కోసం పాటుపడుతున్న తీరును సాధారణ కార్యకర్తలమైన తాము గమనిస్తూనే ఉన్నామన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'అది నేను నేషనల్ జనరల్ సెక్రటరీగా ఉన్న సమయం. అప్పుడు మీరు(ప్రధాని మోదీ) సభావన మిషన్ ప్రోగ్రామ్ సందర్భంగా ప్రతీ ఒక్కరి కష్టాలను అడిగి తెలుసుకోవటం చూశాను. ఆ ప్రోగ్రామ్ తర్వాత మేము మీ గ్రీన్ రూములో మిమ్మల్ని కలిశాము. గుజరాత్ నుంచి చాలా మంది ఆ ప్రోగ్రామ్‌కు ఎందుకు వస్తున్నారో భావోద్వేగపూరితంగా మీరు మాకు వివరించారు. ప్రజల ఎమోషన్స్‌తో కనెక్ట్ అయ్యే వారే గొప్ప నాయకులు అవుతారని నాకు అప్పుడు అర్థమయింది' అని చెప్పారు. సందర్భంగా నితిన్ నబీన్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రభుత్వం తిరుప్పరన్కుంద్రం కొండపై కార్తీగై దీపం పండుగ జరగకుండా ఆపడాన్ని ఆయన తప్పుబట్టారు. సోమనాథ్, రామ సేతు, ఇతర చిహ్నాల గురించి మాట్లాడితే ప్రతిపక్ష పార్టీలు అసహనానికి గురవుతాయని అన్నారు. రామసేతు లేదు అనే వారికి, కార్తీగై దీపం పండుగను అడ్డుకునే వారికి భారత రాజకీయాల్లో చోటులేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశసేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యానాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని మోదీ అన్నారు. 45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు. ప్రమాణ కార్యక్రమానికి పలు రాష్ట్రాల నేతలు, ఎంపిలు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.

# గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో ట్రంప్ దూకుడు

## యుద్ధ విమానం మొహరించేందుకు సిద్ధమైన అమెరికా

### తాజా పరిణామాలతో సర్వత్రా ఆందోళన

**వాషింగ్టన్, జనవరి 20:** గ్రీన్‌లాండ్ స్వాధీనం విషయంలో అమెరికా దూకుడుగా వ్యవహరిస్తోంది. తాజాగా ఆ ద్వీపంలోని కీలక సైనిక స్థావరం వద్ద యుద్ధ విమానాన్ని మోహరించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ చేసిన ప్రకటన ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలతో గ్రీన్‌లాండ్ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ట్రంప్ ఏ క్షణాన ఏ ప్రకటన చేస్తారో, ఏ చర్యలు తీసుకుంటారోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకోవాలనే అమెరికా ఆశలను ఉద్దేశిస్తూ.. ఫ్రాన్స్ బహిరంగ విమర్శలు చేసింది. అమెరికా, కెనడా సంయుక్త రక్షణ సంస్థ అయిన 'నార్త్ అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్' తాజాగా గ్రీన్‌లాండ్‌కు సంబంధించి తమ సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేసింది. త్వరలోనే తమ సైనిక విమానం పిటుఫిక్ స్పేస్ బేస్‌కు చేరుకుంటుందని అందులో వెల్లడించింది. ఈ ప్రాంతంలో రక్షణ




కార్యకలాపాలకు సంబంధించిన తమ దీర్ఘకాల ప్రణాళికల్లో భాగంగా ఈ మోహరింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. కెనడా, డెన్మార్క్ రాజ్యం సమన్వయంతో ఈ కార్యకలాపాలు జరగనున్నాయని, గ్రీన్‌లాండ్ ప్రభుత్వానికి దీని గురించి ముందుగానే సమాచారం అందించామని నోరాడ్ తెలిపింది. అయితే దీనిపై డెన్మార్క్ నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. అమెరికా దుందుడుకు చర్యల నేపథ్యంలో డెన్మార్క్ పెద్ద సంఖ్యలో అదనపు బలగాలను గ్రీన్‌లాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది. బలగాలు, సైనిక పరికరాలను మోసుకెళ్లిన అనేక విమానాలు సోమవారం గ్రీన్‌లాండ్‌కు చేరుకున్నాయని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ ఎందుకు దృష్టిసారించారనే దానిపై అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భవిష్యత్తులో రష్యా నుంచి వచ్చే ముప్పు నుంచి కాపాడుకోవడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిపై ఫ్రాన్స్ విదేశాంగ శాఖ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు చేసింది. 'ఏదోఒక రోజు మంటలు చెలరేగితే.. అగ్నిమాపక సిబ్బంది రావాల్సి ఉంటుంది. కాబట్టి ఇప్పుడే ఇంటిని తగలెట్టేయడం మంచిది. ఏదో ఒకరోజు కారుకు ప్రమాదం జరిగితే నష్టం వాటిల్లుతుంది. కాబట్టి ఇప్పుడే కారుకు యాక్సిడెంట్ చేయడం మంచిదని అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఇక, గ్రీన్‌లాండ్ సాధించుకునేందుకు అగ్రరాజ్యం చేస్తున్న ప్రయత్నాలపై ఫ్రాన్స్ ఆర్థిక మంత్రి రోలాండ్ లెస్క్యూర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఈయూ, అమెరికా మధ్య ఉన్న వాణిజ్య, ఆర్థిక సంబంధాలను ప్రమాదంలో పడేస్తాయని హెచ్చరించారు.

# శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసు

- విచారణలో దూకుడు పెంచిన ఈడీ
- మూడు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు

**తిరువనంతపురం, జనవరి 20:** శబరిమల ఆలయ బంగారు తాపడాల కేసుపై విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఇటీవల సుప్రీం కూడా ఈ ఏసుపై సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ కేసు విచారణలో భాగంగా మంగళవారం మూడు రాష్ట్రాల్లోని 21 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేరళ, కర్ణాటక, తమిళనాడులలో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, ట్రావన్‌కోర్ దేవశ్వం బోర్డు మాజీ అధ్యక్షుడు పద్మకుమార్‌లకు సంబంధం ఉన్న ప్రాంతాల్లోను, వారి సన్నిహితులకు సంబంధించిన ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కేసుపై కేరళ హైకోర్టు పర్యవేక్షణలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం కూడా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మరింత క్షుణ్ణంగా దర్యాప్తు చేపట్టడానికి బంగారు తాపడాల పునరుద్ధరణ పనుల్లో భాగమైన ఇతర అధికారులను కూడా విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇటీవల అరెస్టైన టీడీబీ మాజీ అధ్యక్షులు ఎ.పద్మకుమార్, మాజీ సభ్యుడు కె.పి.శంకరదాస్‌ల హయాంలోనే ఈ అక్రమాలకు బీజం పడిందన్నారు. శబరిమల ఆలయంలో ఆన్-సైట్ తనిఖీ చేయాలని కేరళ హైకోర్టు ఇటీవల సిట్ అధికారులను ఆదేశించింది. మరోవైపు ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేయాలని భక్తులు, పలువురు అధికారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో ఆలయ ప్రధాన పూజారి సహా ఇప్పటివరకు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు.



# వీధి కుక్కలపై ఇచ్చిన తీర్పుపై విమర్శలు

## మేనకాగాంధీ తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, జనవరి 20:** కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ పై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ఇచ్చిన తీర్పుపై మేనకా చేసిన విమర్శలను తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆమె కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని అభిప్రాయపడింది. వీధి శునకాల అంశంపై నేడు మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎటువంటి ఆలోచన లేకుండా కేంద్ర మాజీ మంత్రి అందరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారని మండిపడింది. కోర్టు ఆచితూచి వ్యవహరించాలని మీరు చెబుతున్నారు. కానీ, మీ క్లయింటు మేనకా గాంధీ ఎటువంటి వ్యాఖ్యలు చేశారో అడిగారా? ఆమె పాడ్‌క్యాస్ట్‌ను విన్నారా? ఆలోచన లేకుండా ప్రతి ఒక్కరిపై అన్ని రకాల వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ఆమె తీరు గమనించారా? అని మేనకా గాంధీ తరఫున సీనియర్ అడ్వేకేట్ రాజు రామచంద్రన్‌ను సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఆమె మాటలు కోర్టు ధిక్కారమే అయినప్పటికీ న్యాయస్థానం ఔన్నత్యం దృష్ట్యా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంది. వీధి శునకాల సమస్యను కట్టడిచేసేందుకు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఆమె ఎంత బ్జడెట్ కేటాయించారని ఈ సందర్భంగా పిటిషనర్‌ను జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. శునకాలకు ఆహారం పెట్టేవారిని జవాబుదారీ చేయాలని తేలిగ్గా న్యాయస్థానం వ్యాఖ్యానించలేదని, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అలా చెప్పామన్నారు.

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రులు, మంత్రులకు పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు భారత్ వైపు మాత్రమే చూస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం అంతా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉందని వెల్లడించారు. వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి అగ్రస్థానానికి చేరుతుందని సీఎం పేర్కొన్నారు.మన దేశానికి బలమైన నాయకత్వం ఉందని... మన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటిచెప్పామని తెలిపారు. పటిష్టమైన వ్యవస్థల రూపకల్పన కూడా జరుగుతోందని వివరించారు. దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా భారత్‌కే ప్రాతినిధ్యం వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాలుగా పోటీపడినా.. దేశంగా ఒక్కటిగానే ఉన్నామని, పరస్పరం సహకరించుకుంటున్నామని వెల్లడించారు. సంపద ఒక్కటే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఏపీలో ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నుంచి ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోందో నేర్చుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

### పెట్టుబడులకు ఏపీ అతిపెద్ద మార్కెట్

నాలెడ్జ్ ఎకానమీ మన దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తోందని.. దీని ద్వారా సంపద సృష్టి జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని పేర్కొన్నారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందని ఆయన వెల్లడించారు. మంగళవారం.. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక వేత్తలతో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై చర్చించారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి, ఏపీ సానుకూలతలపై మాట్లాడారు. దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటానని.. కొత్త ఆలోచనలు పంచుకుంటానని వెల్లడించారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వివరించారు. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని ఏపీని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నామని చెప్పుకొచ్చారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉందని, దీంతో తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌లు అత్యుత్తమ గమ్య స్థానాలని చెప్పుకొచ్చారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారని తెలిపారు సీఎం.

గతంలో పారిశ్రామిక వేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూలాంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. తమకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలని.. అందుకు ఏపీకి రావాలని పిలుపునిచ్చారు. దీనికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామని.. ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని వ్యాఖ్యానించారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్‌ను ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని వివరించారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్-పోర్టులు రాష్ట్రానికి ఉన్న బలమని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని తెలిపారు. అక్కడ అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితులను స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరోకటి లేదని.. పారిశ్రామికవేత్తలకు ఏపీ అతిపెద్ద మార్కెట్ అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి




**అమరావతి :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఐబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలం గా స్పందించారు. కృత్రిమ మేధ (ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు. ఇకపోతే యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా

ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య బ్రేక్ ఫాస్ట్ సెషన్ నిర్వహించింది. ఈ సెషన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏవో, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ సహా పలు విదేశీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి-ఏపీ సానుకూలతలపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇంధనం, డిజిటల్ ఇన్‌ఫ్రాలో పెట్టుబడులపై నెలకొన్న అవకాశాలపై చర్చ చేపట్టారు. లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులకు సంబంధించి అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు, విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో సాధించిన పెట్టుబడులను సీఎం వివరించారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ అంశాలపై దృష్టిపెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల దగ్గరకు స్వయంగా వెళ్లిన సీఎం చంద్రబాబు.. వారిని ఆత్మీయంగా పలకరించారు.

# ఏపీలో లక్షకోట్ల ప్రాజెక్ట్

మొదటి పేజీ తరువాయి

ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ మెండాతో మంత్రి లోకేశ్ జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించడం, విశాఖనగరంలో జీసీసీ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో సుమారు 50 ఎకరాల్లో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉఅఅ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ఆర్ఎంజడ్ సంస్థ అంగీకరించింది. దావోస్‌లో జరిగిన 2026 వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఆర్ఎంజడ్ ఛైర్మన్ మనోజ్ ఈ వ్యూహాత్మక పెట్టుబడి భాగస్వామ్యాన్ని ప్రకటించారు. విశాఖపట్నం ప్రాంతంలో దశలవారీగా 1 గిగావాట్ వరకు సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కూడా ఆ గ్రూప్ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. విశాఖపట్నం ప్రాంతంలో సుమారు 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ జెన్ డిజిటల్, ఏఐ వర్క్ లోడ్‌కు మద్దతు ఇస్తుందన్నారు. స్థిరత్వం, గ్రీన్ పవర్ ఇంటిగ్రేషన్‌కు ప్రాధాన్యత ఇస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరోవైపు రాయలసీమలో టేకులోడు వద్ద ఆర్ఎంజడ్ గ్రూప్ సుమారు 1,000 ఎకరాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ పార్క్‌ను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించింది.

### విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్

### ఎవల్యూషన్ సినర్జిటిక్ సంస్థతో లోకేశ్ చర్చలు

విశాఖపట్నం, కాకినాడ పోర్టుల్లో హైడ్రోజన్ టెర్మినల్ ట్రాక్టర్స్ పైలట్ వాహనాలను తయారు చేసి వినియోగించాలని కాంప్లెక్ట్ వెహికల్స్, మొబిలిటీ సిస్టమ్స్ అభివృద్ధిలో ప్రత్యేకత కలిగిన ఏఓ సంస్థను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. స్పెయిన్‌కు చెందిన ఎవల్యూషన్ సినర్జిటిక్ ఆటోమోటివ్ ఎస్ఎల్ సంస్థ ఎండీ జోస్ మెల్లాడోతో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఏపీ ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్, జీరో-ఎమిషన్ వెహికల్స్ (జడ్ఈవీ) రంగాల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వాములను బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉంది. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కులు, పోర్టులు, ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తూ ఏపీ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను సాకారం చేయ-బోతోంది. ఏపీ పారిశ్రామిక పార్కుల్లో ఎలక్ట్రిక్/హైడ్రోజన్ ఆఫ్ రోడ్ వాహనాల కోసం కో-పైలట్‌ను అభివృద్ధి చేసి,



రీడిజైన్, ఆప్టిమైజేషన్‌కు నేతృత్వం వహించండి. ఇందుకు అవసరమైన టెస్ట్ బెడ్‌లు, అనుమతులను ఏపీ ప్రభుత్వం అందిస్తుంది. ఏపీ ప్రారంభ దశ ఆవిష్కరణలను ప్రోత్సహించాలని భావిస్తోంది. ప్రొటో టైప్ అభివృద్ధికి, ఇంజినీర్ల శిక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. ఇండస్ట్రియల్ లేదా అడమిక్ క్యాంపస్‌లో చిన్న ఇంజినీరింగ్ శాండ్ బాక్స్‌లను అందిస్తుందని తెలిపారు.

# ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్



మొదటి పేజీ తరువాయి

ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బ్జడెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

### మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పరీక్షలు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి పరీక్షల తుది షెడ్యూల్ విడుదల అయింది. గతంలో ఇచ్చిన టెంటేటివ్ షెడ్యూల్‌న్నే ÷నైల్ షెడ్యూల్‌గా ఖరారు చేస్తూ పరీక్షా విభాగం మంగళవారం పాఠశాలలకు సమాచారం ఇచ్చింది. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రకటన విడుదల చేశారు.పదవతరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా ఉంది. మార్చి 16వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్.,మార్చి 18వ తేదీన సెకండ్ లాంగ్వేజ్.,మార్చి 20వ తేదీన ఇంగ్లీషు.,మార్చి 23వ గణితం.,మార్చి 25వ తేదీన ఫిజికల్ సైన్స్.,మార్చి 28వ తేదీన బయోలాజికల్ సైన్స్. మార్చి 31వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు.

# ధాన్యం కొన్న వెంటనే నగదు జమ



మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని.. రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని.. అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. 'రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ -- 2026, కొల్లూరు లో పాల్గొన్న వివేకా విద్యా భారతి విద్యార్థులు




**అమంగల్, జనవరి,20(సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు లోని వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ – తెలంగాణ మరియు విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం -- బెంగళూరు వారి సహకారంతో రంగారెడ్డి జిల్లా కొల్లూరులో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 విజ్ఞాన ప్రదర్శనలను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్,ఉపాధ్యాయులు మల్లేష్, కరుణాకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతే లక్ష్యం

- 'అరైవ్ అలైవ్'తో వినూత్న ప్రచారం
- గాలిపటాలు ఎగురవేసిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి



**నిర్మల్ జనవరి20( సమయం న్యూస్). :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిపాదించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం మంగళవారం నిర్మల్ జిల్లా ఐ డి ఓ సి ప్రాంగణం లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై 'అరైవ్ అలైవ్' నినాదాలు రాసిన గాలిపటాలను ఎగురవేసి ప్రజలకు వినూత్నంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ఏకైక మార్గమని స్పష్టం చేశారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించడంతో పాటు, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని మంత్రి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ చేపడుతున్న ఈ అవగాహన ఉద్యమం ప్రజల్లో మంచి మార్పు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సాంకేతికతతో పాటు అవగాహన కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల గౌరవం పెరిగేలా ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుంది.

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**దుబ్బాక జనవరి 20( సమయం న్యూస్).:** మంగళవారం దుబ్బాక ఐఓసీ లో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా దుబ్బాక పట్టణంలోని మహిళలకు జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే వారి గౌరవం పెరిగేలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఇదే ఐఓసీ కార్యాలయంలో గతంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం జరిగిందని ఇప్పుడు దుబ్బాక పట్టణంలోని మహిళలకు 11105 చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 26వేల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడమే కాకుండా పాత రేషన్ కార్డుల్లో 79 వేల పేర్లను అదనంగా చేర్చి లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు. ఉచిత బస్ కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయల విలువైన ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారని తెలిపారు. సొంత ఇంటిలో నివసించాలనేది ప్రతి ఒక్కరి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ఆ కల నెరవేరుతుందని తెలిపారు. ఇండ్లు లేని వారందరికీ సొంత ఇంటి అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమని, దుబ్బాక నియోజకవర్గంలో మొదటి విడుదల 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది మరియు రానున్న ఏప్రిల్ నెలలో రెండో విడతలో మరో 3500 ఇండ్లను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని, జిల్లావ్యాప్తంగా 12,500 మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే 80 శాతం ఇండ్ల నిర్మాణం గ్రౌండింగ్ జరిగిందని ఆయా స్థాయిలో డబ్బులు కూడా వారి అకౌంట్లలో ప్రభుత్వం జమ చేసింది. జిల్లాలో రైతు భరోసా కింద 390 కోట్ల రైతుల ఖాతాలో జమ చేశారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు గృహాలకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతుంది. వడ్డీలేని రుణాలు దుబ్బాక పట్టణంలో 1 కోటి 26 లక్షల ఆయా గ్రూపులకు అందజేయడం జరిగింది. ఇందిరమ్మ చీరలు పంపిణీ పట్టణంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరకు హర్హులే గ్రూపులో ఉన్నవారికి మాత్రమే ఇస్తారనే అపోహ వద్దని తెలిపారు. మీ వార్డుల వారీగా అర్హత గల ప్రతి మహిళలకు అధికారులు చీరల పంపిణీ లో చేస్తారని వార్డు మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలను స్వీకరించి మహిళలకు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా లబ్ధి పొందాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, దుబ్బాక ఏఎంసి చైర్మన్ కొంగర రవి, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, పిడి మెప్మా హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- 'దిశా' సమావేశంలో ఎం.పీ ధర్మపురి అర్వింద్
- పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్




**నిజామాబాద్, జనవరి 20( సమయం న్యూస్).** ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబడిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాదమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నారని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, ఫులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ.



**యాదగిరి గుట్ట జనవరి20( సమయం న్యూస్).:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా... మెప్మా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 98,23,458 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టిందని రాష్ట్రంలో 265 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు అందుకు గాను ప్రభుత్వం 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ధనిక కుటుంబ సభ్యులు ఏ బియ్యం అయితే తింటున్నారో అవే సన్న బియ్యం ప్రతి పేద ప్రజలు కడుపు నిండా అన్నం తినాలనే లక్ష్యంతో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అర్హులైన 16,152 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు ఆర్థికంగా , బలోపేతం చేయడం కోసం పెట్రోల్ బంకులు కూడా మహిళల పేరున ఇస్తున్నామన్నారు. ప్రతి పేద వారు సొంత ఇంట్లో ఉండాలనే గొప్ప లక్ష్యంతో ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట టౌన్ కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం 100 కోట్లతో యాదగిరిగుట్టలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్టలో 210 కోట్ల వ్యయ తో చేపట్టిన పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కావొస్తున్నందున ప్రతి ఇంటికి గోదారి జలాలు అందుతాయన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ పూర్తి అయితే పరిసర ప్రాంతాలకు , రైతులకు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ...మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆడ బిడ్డకు పుట్టింటి సారెగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్వరలో ఇళ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని, అభివృద్ధి పథంలో యాదగిరిగుట్టను ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కు గాను వివిధ బ్యాంకులు మరియు శ్రీనిధి వారి సహకారంతో 87 సంఘాలకు రూ. 12,73,00,000 బ్యాంకు లింకేజి చెక్కును స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**గజ్వేల్ జనవరి 20( సమయం న్యూస్) :** గజ్వేల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్ లో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. వంట గదికి వెళ్ళి ఆహార పదార్థాలు బీరకాయ పప్పు, సాంబారులను పరిశీలించారు. రోజు కామన్ డైట్ మెను పాటించాలని విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించి ఉదయం ఏం తిన్నావు, మధ్యాహ్నం భోజనం బాగుంటుందా, సెలబస్ ఎంత వరకు వచ్చింది, చదువు ఎలా సాగుతుందని విద్యార్థులను అడగ్గ ఉదయం రాగి జావా తాగమని, భోజనం మీరు పాఠశాలను పర్యవేక్షణ చేస్తున్నప్పటినుండి నుండి మెరుగైందని, సిలబస్ సగం కంటే ఎక్కువ అయిందని విద్యార్థులు తెలిపారు. ఒక ఉన్నతమైన లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా బాగా చదవాలని తెలిపారు. పాఠశాలలోని కిచెన్ గార్డెన్ లో పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బంది నీ ఆదేశించారు. విద్యార్థులకు చదువు, మధ్యాహ్న భోజనం విషయంలో రాజి పడవద్దని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ ఉపాధి విస్తరణ లక్ష్యంగా భవనాల నిర్మాణం, భూ సమస్యలపై జిల్లా స్థాయి సమీక్ష

**-- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం జనవరి20( సమయం న్యూస్).:** జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న వివిధ భవనాల నిర్మాణాలు, భూమి సేకరణ, భూ పరిపాలన అంశాలపై మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ట, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు తదితర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ భవనాలు పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైతే అదనపు భవనాల నిర్మాణానికి కూడా స్థల సేకరణ చేపట్టాలని సూచించారు. మండల కేంద్రాల్లో మండల సమాఖ్య (మండల సమైక్య) భవనాల నిర్మాణానికి అల్లాపల్లి, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కరకగూడెం మండలాల్లో 400 చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తహసీల్దార్లకు స్థల కేటాయింపుకు సంబంధించి తక్షణమే దరఖాస్తు చేయాలని తెలిపారు. చంద్రుగొండ, ఇల్లందు, ములకలపల్లి, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ గోదాములు వర్షాకాలంలో ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో 200 చదరపు గజాల విస్తీర్ణంలో లైవ్‌లిహుడ్ వర్క్‌షెడ్‌ల నిర్మాణం ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళా సమాఖ్య భవనాల సమీపంలో అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. స్థల సేకరణలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన స్కెచ్‌లు, అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. దాతల నుండి స్వీకరించే భూములను చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం మాత్రమే స్వీకరించాలని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలకు సంబంధించిన రెగ్యులరైజేషన్ అంచనాలను వెంటనే సమర్పించాలని తెలిపారు. భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని, 70 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాల్లో బీఎ ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సేకరణకు సంభదించిన సర్వే పనులు వేగవంతం చేయాలని, జాతీయ రహదారులు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలకు సంబంధించిన భూ సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏడు మండలాల్లో చేపట్టనున్న రీ-సర్వే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. జీ సర్వేలో భాగంగా భూ సంబంధిత పత్రాలు సరిచూడటానికి అవసరమైన పత్రాలు అందుబాటులో ఉండేలా గ్రామాల్లో టామ్‌టామ్, ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం కంటే అధికంగా ఉన్న భూములను గుర్తించి, ఆన్‌లైన్ పహాణీల ఆధారంగా నివేదికలు తయారు చేసి, గ్రామ పరిపాలన అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న ప్రధాన భూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, ప్రతి సంవత్సరం వరదలకు గురయ్యే ప్రాంతాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాల అవసరాలను గుర్తించి కేటాయింపులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైన భూమిని సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల సెన్సస్ సర్వే జాతీయ స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో, చిన్న నీటిపారుదల వనరుల వివరాలను సేకరించి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని, ఈ సర్వేను జనవరి 25లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జనవరి20( సమయం న్యూస్) :** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ , మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్యమే మహాభాగ్యం.. పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యత

## కోడంగల్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,".




**కొడంగల్ మున్సిపల్, జనవరి,20(సమయం న్యూస్) :**పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆరోగ్యం శాఖకు, వారి కుటుంబానికి ఎంతో విలువైనదని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఎస్పీ తెలిపారు. కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా, అన్నీ పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించే సిబ్బందికి కూడా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో, జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు పరిగి సబ్ డివిజన్ మరియు తాండూర్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, హోం గార్డ్స్ అధికారులకు కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన "మెగా ఉచిత వైద్య శిబిరాన్ని" ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నిన్న జిల్లా కార్యాలయంలో జరిగిన శిబిరానికి కొనసాగింపుగా 2వ రోజు పరిగి,తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, అధికారులు, హోం గార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన యశోద, మ్యాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ మరియు ప్రభుత్వ వైద్య నిపుణులను నేరుగా కోడంగల్ తీసుకువచ్చి, సిబ్బందికి జనరల్ చెకప్,(ఇ ఎన్ టి), కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, కంటి మరియు దంత వైద్య పరీక్షలను అత్యాధునిక పరికరాలతో నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించి, వైద్య పరీక్షలు చేయించుకుంటున్న సిబ్బందితో ఎస్పీ మాట్లాడనారు. అనంతరం ఎస్పీ ఇట్టి కార్యక్రమం లో మాట్లాడుతూ "పోలీసుల జీవితం నిత్యం సవాళ్లతో, సమయాభావంతో కూడుకున్నది. ఈ క్రమంలో చాలామంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలే భవిష్యత్తులో పెద్ద ముప్పుగా మారకముందే, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి. క్షేత్ర స్థాయిలో పనిచేసే కానిస్టేబుల్ నుండి అధికారి వరకు అందరూ శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలరు" అని తెలిపినారు. సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడు ముందు వరసలో ఉంటాము అని జిల్లా ఎస్పీ ఇట్టి కార్యక్రమం సంధార్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఈసిజి 2ఐ ఎకో, రాండమ్ బ్లడ్ షుగర్ (=దీూ), బీపీ, దీవీ× వంటి నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. మరియు అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీతో పాటు, తదుపరి చికిత్స కోసం స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా రిఫరల్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,డిప్యూటీ డీఎంహెచచవతీతీచ రవీందర్ యాదవ్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,తాండూర్ డీఎస్పీ యాదయ్య,పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి , తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, కొడంగల్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్ర ప్రియా, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, పరిగి, కొడంగల్ డివిజన్ ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, హోం గార్డ్స్ అధికారులు, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు వెంకటేష్, సంజయ్ వివేక్, డ్రగ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, డ్రగిస్ట్ ఆ కెమిస్ట్ ఇంచార్జ్ శ్రీనివాస్ మరియు వారి బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా సత్కరించారు. తమ కుటుంబాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు పోలీస్ సిబ్బంది ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు భద్రతపై బేగంపేటలో అవగాహన



**సికింద్రాబాద్, జనవరి 19 (సమయం న్యూస్) :**Arrive Alive Campaign" మరియు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం--2026 సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం మోండా మార్కెట్ పరిధిలోని రైతు బజార్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బేగంపేట ట్రాఫిక్ టిటిఐ ఇన్స్పెక్టర్ శ్రీ నాగుల అశోక్ నేతృత్వం వహించగా, మార్కెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ వి. రాంచందర్ సహకారం అందించారు. ఈ సందర్భంగా శ్రీ నాగుల అశోక్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్టు ఉపయోగించకపోవడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ జంపింగ్, అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల ప్రాణనష్టం సంభవిస్తుందని వివరించారు. అలాగే పాదచారులు జీబ్రా లైన్లను వినియోగించడం ద్వారా భద్రత పెరుగుతుందని సూచించారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడిపితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వి. రాంచందర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన మానవ ప్రాణాలను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో రైతు బజార్ వ్యాపారులు, కొనుగోలుదారులు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులతో పాటు టిటిఐ బేగంపేట సిబ్బంది సాయికుమార్, కృష్ణ పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేయాలి

**● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.**

**మహబూబ్ నగర్ జనవరి20( సమయం న్యూస్). :** జనవరి 28 నుండి మార్చి 5 వరకు జరుగనున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి,మన్యం కొండ బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమీక్షించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా

ఆయా శాఖల అధికారులు తమ శాఖల వారీగా చేయవలసిన పనుల ఏర్పాట్లు పై వివరించారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నందున ముఖ్యంగా ఫిబ్రవరి 1 రథోత్సవం,శని,ఆదివారాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని,అందుకు కనుగుణంగా అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు ఆర్ అండ్ బీ శాఖ అధికారులు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కొండ పైన,దిగువన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు భక్తులకు 24 గంటల పాటు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల స్నానాల అవసరార్థం కోనేరులో నీటి నిల్వ ఉండేటట్టు చూడాలని అన్నారు. మత్స్య శాఖ అధికారులు కోనేటి ప్రాంతంలో గజ ఈతగాళ్లను నియమించాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం, తాటి కల్లు, మాంసం విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్పందించే విధంగా మొబైల్ టీం లతో పాటు రద్దీ రోజుల్లో అగ్నిమాపక వాహనంఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. కొండ పైకి భక్తులను తీసుకు వెళ్లేందుకు మినీ బస్సులను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారిని ఆదేశించారు. ఆర్.టి.సి.,దేవాలయ అధికారులు సమన్వయంతో భక్తులను పైకి తీసుకు వెళ్ళేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. బస్సుల పార్కింగ్ కు,ట్రాఫిక్ నియంత్రణ కు ఆర్.టి.సి,పోలీస్ శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేటట్టు చూడాలని అన్నారు. త్రాగు నీరు,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు మున్సిపాలిటీ, పంచాయతీ శాఖా అధికారులు, శానిటేషన్, టాయిలెట్స్, శుభ్రత కు కావలసిన సిబ్బందిని నియమించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు,పంచాయతీ ఎం.పి.ఓ.లు,పంచాయతీ సిబ్బంది తో పాటు భూత్పూర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శానిటరీ సిబ్బందిని నియమించనున్నట్లు డి.పి.ఓ తెలిపారు.. దుకాణాల యజమానులు షాపు లు రోడ్డు పైకి రాకుండా ఏర్పాట్లు. చేయాలని,షాప్ ల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేసుకుంటేనే దుకాణాలకు అనుమతివ్వాలని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలన నాణ్యత ను పరిశీలించాలని ఆదేశించారు. కొండ పై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు తమ శాఖ



తరపున సిబ్బందిని నియమించి విధులు నిర్వర్తించాలని సూచించారు

అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, దొంగతనాలు జరుగకుండా గట్టి నిఘా ఉంచుతామని అన్నారు. ఈ జాతర సందర్భంగా 702 పోలీసు సిబ్బందిని 5 సెక్టార్లలో, రెండు షిఫ్టులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భద్రతా ఏర్పాట్ల కొరకు 100 సి.సి.టి. వి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మన్యంకొండ ఆలయ ఈ. ఓ శ్రీనివాస రాజు ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

-- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జనవరి 20( సమయం న్యూస్).:**రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**లెస్ ప్లాస్టిక్,లెస్ పేపర్,లెస్ పవర్ ను సమర్థవంతంగా అమలు చేయాలి**

ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని,కార్యాలయాల ఫైల్స్ అన్ని ఈ ఆఫీసు లో ఉండాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం తగ్గించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి,జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం

- రూరల్ ఎస్సై రాముడు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**నారాయణపేట,మండలం, జనవరి,20(సమయం న్యూస్ :**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు Arrive Alive కార్యక్రమంలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొల్లంపల్లి జడ్పిహెచవతీతీచస్ స్కూల్లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించేందుకు రోడ్డు భద్రతకు సంబంధించిన వాల్ పోస్టర్లను రూరల్ ఎస్సై రాముడు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై రాముడు మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకపోవడం అని తెలిపారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, మైనర్ వయస్సులో వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా మారి రోడ్డు భద్రతకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసాయి తేజ రెడ్డి, పోలీస్ సిబ్బంది, హెచ్.సి సురేందర్, స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన జీతాలు వెంటనే ఇవ్వాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేత

**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 20 :** గజ్వేల్,ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ కార్మికులకు బకాయి పడిన మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని పని చేసుకుంటే కుటుంబ అవసరాలకు డబ్బులు వస్తాయని ఆశపడితే గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు జీతాలు లేకపండగ పూట పస్తులు ఉండాల్సి వచ్చిందని అన్నారు సాంకేతికత కారణం పేరుతో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వేధించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పట్టణంలో మురికివాడలు, రోడ్లను, మురికి కాలువల శుభ్రం చేస్తుంటే కార్మికుల పట్ల చులకన భావంతో వ్యవహరిస్తున్నారని అన్నారు . కార్మికులందరికీ ఈఎసచవతీతీచ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు వెంటనే వేతనాల సమస్య పరిష్కరించాలని లేనిచో విధులు బహిష్కరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు యాదగిరి కనుకయ్య కనుక రాజు సురేందర్ చంద్రం బాలస్వామి సాయిలు స్వామి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



**మొయినాబాద్, జనవరి 20: (సమయం న్యూస్) :** ఈరోజు మొయినాబాద్ రైతు వేదికలో మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్,జవీ=ఖీ చెక్కులను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డి రెడ్డి ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ దర్శనం , వీ=హా గౌతమ్ , మున్సిపల్ కమీషనర్ ఖాజా మొయినుద్దీన్ , సర్పంచులు,అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది

-- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్.



**నారాయణపేట, జనవరి,20(సమయం న్యూస్) :** క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని నమినీ స్టేడియంలో గత 3 రోజులుగా కొనసాగుతున్న 35వ సబ్ జూనియర్ ఖో - ఖో క్రీడా పోటీలు మంగళ వారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఓబెదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు రోజుల పాటు ఎంతో అట్టహాసంగా కొనసాగాయని ఆయన తెలిపారు. క్రీడా పోటిలలో గెలుపు ఓటమి సహజం అన్నారు. ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని, మరోసారి గెలిచేందుకు పట్టుదలతో ప్రయత్నించాలని ఆయన సూచించారు. అలాగే గెలిచిన వారు మున్ముందు జరిగే పోటీల్లోనూ ప్రతిభ చాటాలి అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర స్పోర్ట్స్ ప్రెసిడెంట్, పాలమూరు స్పోర్ట్స్ ప్రెసిడెంట్ విలియమ్స్, డివైస్ ఓ వెంకటేష్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సిములు, తఖి, సర్ఫరాజ్ హుస్సేన్ అన్సారి, మాజీ ఏ.ఎం. సి.డైరెక్టర్,రిటైర్డ్ పి ఈ టి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి సీనియర్ పీడీలు నర్సిములు, రత్నయ్య బాలరాజు, సాయినాథ్, నరసింహ రెడ్డి, రవికుమార్, వెంకటేష్, రాజశేఖర్, మౌలాలి, వేణుగోపాల్, పర్వీన్, తిరుమలేష్ గణేష్, చక్ర వర్తి, హారిక దేవి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

- డిప్యూటీ సీఎం,భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం , జనవరి 20 :( సమయం న్యూస్ ) :**స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రిభట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెయిన్ సిస్టం వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు.


- జిల్లా ఎస్పీ: డాక్టర్.వినీత్.
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి




**నారాయణపేట, జనవరి,20 (సమయం న్యూస్) :** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేర గాళ్ళ రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్. ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసు కట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## చేవెళ్లలో సంక్షేమానికి వెలుగు

- లబ్ధిదారుల చేతుల్లో చెక్కులు
- ఒక చెక్కు -- వెయ్యి ఆశలు
- రూ.1.16 కోట్ల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్,
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చేవెళ్ల, జనవరి 20 (సమయం న్యూస్):**చేవెళ్ల నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలుకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మరోసారి నిబద్ధతకు నిదర్శనంగా నిలిచారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణం మరియు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఆయన అధికారికంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మంజూరైన మొత్తం రూ.1.16 కోట్ల విలువైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు.

కార్యక్రమ ప్రధానాంశాలు

1) కళ్యాణలక్ష్మీ / షాదీ ముబారక్ పథకం

అర్హులైన లబ్ధిదారులు: 100 మంది

మంజూరైన మొత్తం: రూ.1,00,11,600/-

లక్ష్యం: పేద కుటుంబాల్లో వివాహాలు ఘనంగా, ఆర్థిక భారం లేకుండా జరగేందుకు ప్రభుత్వ సహకారం

ప్రయోజనం: మహిళల ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం పెంపొందించడం

2) ముఖ్యమంత్రి సహాయ నిధి

లబ్ధిదారుల సంఖ్య: 38 మంది

మంజూరైన మొత్తం: రూ.15,93,500/-

పరిధి: చేవెళ్ల, నవాబ్‌పేట్, షాబాద్ మండలాలు

లక్ష్యం: అనారోగ్యం, అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఉన్న పేదలకు ఆర్థిక భరోసా

ప్రయోజనం: ఖరీదైన వైద్య చికిత్సలకు ఆర్థిక అడ్డంకులు లేకుండా చేయడం

ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య వ్యాఖ్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా అందేలా పారదర్శకంగా అమలు జరుగుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొస్తున్నాయి. అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

# అమాయక మహిళలే లక్ష్యంగా..

## -దృష్టి మరల్చి బంగారం దొంగిలిస్తున్న
## -అంతర్ జిల్లా ముఠా అరెస్ట్
## -జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,.




**వికారాబాద్, జనవరి,20(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా అమాయక మహిళలే లక్ష్యంగా చేసుకొని, వారి దృష్టి మరల్చి బంగారం దొంగిలిస్తున్న ముగ్గురు పాత నేరస్తుల ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.నేర వివరాలు ఒ దర్యాప్తు:జిల్లాలోని ధారూర్, వికారాబాద్ టౌన్ మరియు పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుసగా మహిళలను మోసం చేసి బంగారం దొంగిలించిన ఘటనలు నమోదు కావడంతో, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈ కేసులను సీరియస్‌గా పరిగణించారు. నిందితులను తక్షణమే పట్టుకోవాలని జిల్లా సీసీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల మేరకు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ ఆధ్వర్యంలోని బృందం రంగంలోకి దిగింది. సీసీటీవీ ఫుటేజీలు, టెక్నికల్ ఆధారాలు మరియు నేరం జరిగిన తీరును విశ్లేషించి, పక్కా సమాచారంతో ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు చేయబడిన నిందితులు:

-1)వేముల లక్ష్మీ ఒ/శీ వేముల నాగేశ్వరరావు,రామారావు నగర్,దగ్గర:స్కూల్,బోరాబండ, బాలానగర్.

-2) చెల్లా నర్సమ్మ ఒ/శీ చెల్లా వెంకటేశం, =/శీ ఇంటి నం. 8-19, దంగా ఖలీజ్ ఖాన్, కిస్మాత్ పురా, రాజేందర్ నగర్, కెవి రంగారెడ్డి.

-3)బండరి అనిత్ వ.బండరి గిరి,ాాస్త్రవ:శివ శంకర్ కాలోని, యల్లమ్మ టెంపుల్, ఫతే నగర్, బాలానగర్,సనత్ నగర్

,వీరు కేవలం వికారాబాద్ జిల్లాలోనే కాకుండా నారాయణపేట జిల్లాలోని మద్దూర్, కోస్గి మరియు నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ, గతంలో సైబరాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, రాచకొండ మరియు జగిత్యాల జిల్లాల్లో సుమారు 28 కేసుల్లో నిందితులుగా ఉన్నారు.

నేరం చేసే విధానం... ఈ ముఠా ప్రధానంగా ఒంటరిగా ఉన్న, వయసు పైబడిన అమాయక మహిళలనే టార్గెట్ చేస్తారు. వీరి మోసం చేసే పద్ధతి ఈ విధంగా ఉంటుంది:

1.నకిలీ బంగారం ఎర: రద్దీగా ఉండే మార్కెట్లు లేదా నిర్మానుష్య ప్రదేశాల్లో మహిళలను ఎంచుకుంటారు. వారి ముందు నకిలీ బంగారు బిస్కెట్లు, రాడ్లు లేదా బంగారు రంగు పూసిన రాళ్లను పడవేస్తారు లేదా తమకు దొరికినట్లు నటిస్తారు.

2. నమ్మకంతో మోసం (జశీఅటఱంఎఅఎఎ ఎతీఱఎ౧): "మాకు బంగారం దొరికింది, దీనిని మనం పంచుకుందాం" అని బాధితురాలిని నమ్మించి మాటల్లో పెడతారు. ఆ నకిలీ బంగారాన్ని బాధితురాలికి ఇచ్చి, ఆమె మెడలో ఉన్న అసలైన బంగారు గొలుసులు, కమ్మలు తీసుకుంటారు.

3.మత్తు మందు ప్రయోగం: కొన్ని సందర్భాల్లో బాధితురాలిని మాటల్లో పెట్టి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మత్తు మందు ప్రయోగించి వారు స్పృహ కోల్పోయాక బంగారం దొంగిలిస్తారు.జిల్లాలో జరిగిన ప్రధాన సంఘటనలు:

ధారూర్ (22.11.2025): కంది లక్ష్మమ్మ అనే మహిళ కూరగాయల మార్కెట్ వద్ద ఉండగా, ఆమెకు నకిలీ బంగారు రాడ్ చూపించి, ఆమె మెడలోని 1.8 తులాల బంగారం (గొలుసు, కమ్మలు, మ్యాట్టీలు) కాజేసి మోసం చేశారు. వికారాబాద్ (30.11.2025): బాసుపల్లి సత్యమ్మను సుభాష్ నగర్ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, బంగారం రాయి లాంటి వస్తువు చూపించి, ఆమెకు తెలియకుండానే మత్తు మందు ప్రయోగించి 2 తులాల గొలుసును దొంగిలించారు.

పరిగి (05.01.2026): పోమల ఈశ్వరమ్మను వెంబడించి, రోడ్డుపై పర్సు దొరికినట్లు నాటకమాడి, అందులో 5 తులాల బంగారం ఉందని నమ్మించారు. ఆ నకిలీ బిస్కెట్ ఆమెకు ఇచ్చి, ఆమె వద్ద ఉన్న 1 తులం గొలుసు, 3 గ్రాముల కమ్మలు తీసుకొని ఉడాయించారు. ప్రజలకు విజ్ఞప్తి:అపరిచితులు ఎవరైనా బంగారం దొరికిందని చెప్పినా, లేదా మాయమాటలు చెప్పి దగ్గరకు వచ్చినా నమ్మవద్దు. ముఖ్యంగా మహిళలు మార్కెట్లు, ప్రయాణాల్లో ఉన్నప్పుడు అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. అనుమానం వస్తే వెంటనే డయల్ 100 కి లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరుచున్నాము.

కేసును చాకచక్యంగా ఛేదించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.స్వాధీనపర్చుకున్న వస్తువులు:1). 8 తులాల 8 గ్రాముల బంగారము 2). 50 తులాల వెండి. 3). మూడు (3) సెల్ ఫోన్లు.

# జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని విజయ వంతం చేయాలి

## --- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**నారాయణపేట, జనవరి,20(సమయం న్యూస్) :** జాతీయ ఓటరు దినోత్సవం ఈ నెల(25న) ర్యాలీని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్ల ను చైతన్యం కలిగించడమే ఓటరు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె తెలిపారు. అయితే 25 న ఆదివారం సెలవు ఉండటంతో ఈ నెల 23 న అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జాతీయ ఓటరు దినోత్సవానికి ఒక థీమ్ ఇవ్వడం జరుగుతుందని ఈ సారి మై ఇండియా - మై ఓటు నినాదంతో అన్ని ప్రభుత్వ శాఖలు 25న ర్యాలీ లో పాల్గొని విజయ వంతం చేయాలని ఆమె ఆదేశించారు. అదే రోజు సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లను పిలిచి సన్మానం చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి 25న బహుమతులను అందజేయాలన్నారు.

**భూసేకరణ ను త్వరిత గతిన పూర్తి చేయాలి**

మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా జిల్లాలో గుర్తించిన గ్రామాల్లో చేపట్టాల్సిన భూ సేకరణ ను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరా కు రూ.20 లక్షల నష్టపరిహారాన్ని పెంచి ఇస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పటి దాకా సేకరించిన భూములకు సంబంధించి ఎంత మంది రైతులకు నష్టపరిహారం అందింది !.. ఇంకా ఎంత మందికి అందించాల్సి ఉంది!.. ఇంత వరకు సేకరించిన భూముల వివరాలు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాల గురించి ఆయా మండలాల తహసీల్దార్ల తో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. మిగిలిన భూ సేకరణ ను వెంటనే పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఆయా మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో 80 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాగ మయి శంకుస్థాపన



**ఖమ్మం , జనవరి 20 : ( సమయం న్యూస్ ) :** సుమారు 80 లక్షల అభివృద్ధి పనులకు మంగళవారం సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. జవహర్ నగర్ రోడ్ లో పట్టణ ముస్లిం సోదరులు తో కలిసి "ఈద్గా " ప్రహరీ గోడకు సుమారు 50 లక్షలు రూపాయలు తో అభివృద్ధి పనులకు, ,ఎన్టీఆర్ కాలనీ మసీద్ లో సుమారు 5 లక్షలు తో షెడ్ నిర్మాణం కోసం , ముళ్ల తీగల ఫ్యాక్టరీ వద్ద నూతన సీసీ రోడ్లు నిర్మాణం కోసం 25 లక్షలు రూపాయలు తో శంకుస్థాపన లు చేశారు. ఎన్టీఆర్ కాలనీ , బై పాస్ రోడ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం జరిగిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తుపల్లి,కల్లూరు మున్సిపాలిటీ ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. సత్తుపల్లి , కల్లూరు మున్సిపాలిటీలలో ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా, కుల మతాలు తేడా లేకుండా అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ,తోడుగా ఉంటుందని హిందూ, ముస్లిం అన్నదమ్ములగా కలిసిమెలిసి ఉండాలని మనందరం కలిసి అభివృద్ధి సాధించుకుందామని తెలిపారు. .


# కిషన్ కుటుంబానికి గ్రామస్తుల అండ



**రాయపోల్,జనవరి 20:**రాయపోల్ మండలం మంతూరు గ్రామానికి చెందిన తోడేంగుల కిషన్ గత వారం రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ పర్వేజ్, ఉపసర్పంచ్ బంధరం సంతోష్‌తో పాటు గ్రామస్తులు కిషన్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.కష్టసమయంలో మాటలకే పరిమితం కాకుండా గ్రామస్తులంతా కలిసి ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి ఏమైనా అండగా నిలవాల్సిన బాధ్యతతో గ్రామమంతా ఒక్కటై చేయూతనిచ్చింది.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వేజ్ మాట్లాడుతూ, కిషన్‌కు సంబంధించిన రైతు భీమా విషయంలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ)తో మాట్లాడి, భీమా సొమ్ము వీలైనంత త్వరగా కుటుంబానికి అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇలాంటి సమయంలో గ్రామ పాలకులు, పెద్దలు అందరూ కలిసికట్టుగా బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు.సహాయం చేసిన వారిలో జీడిపల్లి బాగారెడ్డి, వార్డు సభ్యులు నర్సింలు, పాదుల్, దయ్యాల మహిపాల్, పడిగే కుమార్, దండు శ్రీను, పడిగే మల్లేశం, పడిగే కృష్ణ, వరద సంతోష్ లు ఉన్నారు. అలాగే దండు స్వామి 25 కిలోల బియ్యం, మన్నే చిరంజీవి 25 కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి మరింత భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల పోచయ్య, ఖలీల్, కిష్టారెడ్డి, దండు నర్సయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. కష్టసమయంలో గ్రామమంతా ఒక కుటుంబంలా మారి కిషన్ కుటుంబానికి అండగా నిలవడం మంతూరు గ్రామ మానవత్వానికి నిదర్శనంగా నిలిచిందని స్థానికులు చెప్పుకుంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం సీపీ కు బి ఆర్ ఎస్ నేతల ఫిర్యాదు



**ఖమ్మం , జనవరి 20: ( సమయం న్యూస్ ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్‌కు బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం మంగళవారం ఫిర్యాదు చేసింది.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు , బిఆర్ఎస్ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విద్వేషపూరిత, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులతో కూడిన ప్రతినిధి బృందం ఖమ్మం పోలీస్ కమిషనర్‌ను కలిసి సీఎం పై ఫిర్యాదు అందజేసింది.గత జనవరి 18న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలని, గ్రామాల్లో బిఆర్ఎస్ దిమ్మెలను కూల్చివేయాలని బహిరంగంగా పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలు మాత్రమే కాదని, ఇవి ప్రత్యర్థి పార్టీపై భౌతిక దాడులను ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.రాష్ట్ర అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి "పాతిపెట్టాలి", "కూల్చివేయాలి" వంటి హింసాత్మక పదజాలాన్ని వాడటం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు రెచ్చిపోయి దాడులకు పాల్పడే అవకాశం ఉందని, ఇది రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణతకు దారితీస్తుందని బిఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఒక రాజకీయ పార్టీని భౌతికంగా తుడిచిపెట్టాలని పిలుపునివ్వడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నమని ప్రతినిధి బృందం పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో అభివృద్ధిలో చారిత్రాత్మక పాత్ర పోషించిన కేసీఆర్ పై విద్వేషాన్ని వెళ్లగక్కడం, లక్షలాది మంది పార్టీ శ్రేణుల మనోభావాలను దెబ్బతీయడమేనని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఈ రెచ్చగొట్టే ప్రసంగంపై తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ జిల్లా లైబ్రరీ చైర్మన్ ఖమర్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ నాయకులు పొట్ల శ్రీనివాస్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు సద్దాం షేక్, సర్పంచ్ ఆర్మీ రవి, బలుసు మురళీ కృష్ణ, మొహమ్మద్ రఫీ , తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఖమ్మం గర్ల్స్1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఉచిత కోచింగ్ ప్రవేశాలు




**ఖమ్మం జనవరి 20:( సమయం న్యూస్ ) :**స్థానిక రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్--1 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఐ ఐ టీ, జే ఈ ఈ, నీ ట్ ఉచిత సమగ్ర కోచింగ్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ అఖిల ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళాశాలలో డిజిటల్ తరగతులు, టాప్ పబ్లికేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరాల్లో ఈ కళాశాల నుండి ఎంబీబీఎస్ , నీ ట్ లు ప్రముఖ ఇంజనీరింగ్ , ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాలు, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సౌకర్యం, నాణ్యమైన భోజనం, ఉత్తమ విద్యా వాతావరణం కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ముస్లిం విద్యార్థినులకు ప్రాధాన్యతగా ఒకే ఒక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్--1 మాత్రమే ఉండటంతో సీట్లు పరిమితంగా ఉన్నాయని తెలిపారు. తమ కళాశాలలో సీట్ల ఎంపీసీ మైనారిటీ , 30, నాన్ మైనారిటీ , 10 బైపిసి మైనారిటీ -- 30, నాన్ మైనారిటీ -- 10 గా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ ప్రవేశ లకు స్క్రీనింగ్ పరీక్ష ఫిబ్రవరి 12న నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు.ఆసక్తి గల విద్యార్థినులు టీ జీ యం ఆర్ ఈ ఐ ఎస్ టీ ఈ ఐ ఎ ఎన్ జీ ఎ ఎన్ ఎ. ఈ జి జీ.జి ఒ వి. ఇ ఎ ఎన్ వెబ్‌సైట్ ద్వారా ఈరోజే ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 91543 65017 నెంబర్ , రాపర్తి నగర్ కళాశాల లో సంప్రదించి దరఖాస్తులు సమర్పించగలరని ప్రిన్సిపాల్ అఖిల తన ప్రకటనలో పేర్కొన్నారు.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ దక్షిణ భారతదేశపు సైన్స్ ఫెయిర్

## ● సంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న దక్షిణ భారతదేశపు వైజ్ఞానిక ప్రదర్శన



**బొంరాస్ పేట మండలం, జనవరి,20(సమయం న్యూస్) :** దక్షిణ భారతదేశపు వైజ్ఞానిక ప్రదర్శన సదస్సుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని 8వ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థులు జీహెచ్ఎంసీ ఒ ఎంజఇ .యన్.హరిలాల్ ఆధ్వర్యంలో 8 మంది ఉపాధ్యాయులు వందమంది విద్యార్థులతో రెండు బస్సులు తీసుకొని ప్రదర్శన కు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని పీ.ఎం. పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాల్సిందిగా వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి ఆదేశాల మేరకు వైజ్ఞానిక ప్రదర్శన కు హాజరు కావడం జరిగింది.ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటుగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు, కొత్త సాంకేతికత, ఆధునికత, శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక అంశాలు మానవ జీవితంలో సాంకేతిక దోహదపడే టెక్నాలజీ,వ్యవసాయం ,విద్యా ,వైద్యం పరిశ్రమలు, వాతావరణం, భౌగోళ శాస్త్రానికి సంబంధించి వివిధ ప్రాజెక్టుల నమూనాలు విద్యార్థులు పరిశీలించి, తిలకించి వాటిని అవగాహన చేసుకోవడం జరిగింది.దాని వల్ల విద్యార్థులు తమ నిత్య జీవితంలో చాలా కొత్త విషయాలను తెలుసుకుని, వాటిని నిత్యం చదువులో నూతన అంశాలను జోడించడం వల్ల వారు భవిష్యత్తులో ఉత్తమ శాస్త్రవేత్తలుగా, డాక్టర్స్ గా, ఇంజనీర్స్ గా సమాజ అభివృద్ధిలో భాగం కావడానికి ఇలాంటి ప్రదర్శనలు చాలా దోహదపడతాయి +న్.టి.హరిలాల్ తెలిపారు . విద్యార్థులు వివిధ ప్రదర్శన లను చాలా ఆసక్తిగా, కుతూహలంతో ఎన్నో విషయాలను నేర్చుకోవడం జరిగింది. దానివలన వారు భవిష్యత్తులో రాణించడానికి దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు హరిలాల్ తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాశయ్య ,బాకారం చంద్రశేఖర్, లక్ష్మీకాంతరావు, నరసింహులు ,హరికాంత్ భవానీ టీచర్, శోభా టీచర్, శ్రీకాంత్ పిఇటి మరియు మ్యాజిక్ బస్ ఉపాధ్యాయులు వేణు, మహేందర్ పాల్గొనడం జరిగింది.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ



**నారాయణపేట, జనవరి,20(సమయం న్యూస్):** మహబూబ్ నగర్ ఎస్సీ,ఎస్టీ స్టడీ సర్కిల్ లో ఇచ్చే శిక్షణ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ కు సంబంధించిన కర పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్ ద్వారా 5 నెలల పాటు గ్రూప్ - 1, 2, 3, 4 తో పాటు బ్యాంకింగ్,ఎస్ ఎస్ సీ, ఆరర్ బీ తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ అర్హత కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 30 వ తేదీ లోపు ష్ఠష్.ంర్బుఎఎఖతీఎశ్రీవ.ఞశీ.ఱఅ వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు.దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెల 8 న అర్హత పరీక్ష ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు భోజన,హాస్టల్ సదుపాయం ఉంటుందన్నారు. శిక్షణ కాలం 150 రోజులలో 600 సెషన్లు, 900 గంటల నాణ్యమైన తరగతుల బోధన ఉంటుందని, 2500 స్టడీ మెటీరియల్, పర్సనల్ అలవెన్స్ అందించడం జరుగుతుందన్నారు. కాగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు గత రెండు సంవత్సరాలలో 2023-24 లో 42 ఉద్యోగాలు, 2024-25 లో 52 ఉద్యోగాలు సాధించారు.పూర్తి వివరాలకు: 8977340006, 8309657774, సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డి.పి.ఆర్.ఓ.రషీద్, ఐఎంశీ వెంకటేశ్ శెట్టి, సి.పి.ఓ.స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీ ఫామ్స్ ఇవ్వగలవా..

- అటు ఇటు కాని మాటల ఎందుకు - కాలే యాదయ్య రాజకీయ వ్యభిచారి

- చేవెళ్ల ఎమ్మెల్యేకు బీఆర్ఎస్వీ నాయకుడి సవాల్



**చేవెళ్ల, జనవరి 20:( సమయం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ నుంచి బీ ఫామ్స్ ఇవ్వగలవా ఎమ్మెల్యే కాలే యాదయ్య అంటూ బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనపురం శశిపాల్ మండిపడ్డారు. తాజాగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లు అన్న ఆయన మాటలకు కోనపురం శశిపాల్ స్పందిస్తూ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే పార్టీ కండువ కప్పుకొని చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ నుంచి బీ-పామ్స్ ఇచ్చి ఎన్నికల ప్రచారంలో ముందుండి గెలిపించు అప్పుడు నమ్ముతాము మీరు బీఆర్ఎస్ అని ఎద్దేవ చేశారు. అటు కాకుండా ఇటు కాకుండా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అన్నడానికి ఆత్మగౌరవం అడ్డు రావడం లేదని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటే ఉద్యామాల పార్టీ బావితరాల హక్కులకోసం పోరాటాలు చేసిన పార్టీ అలాంటి పార్టీ అని చెప్పి రాజకీయ వ్యభిచారం చేస్తున్నావు అంటు తీవ్ర పదజాలలతో మండిపడ్డారు. నీ అక్రమ ఆస్తులను కాపాడుకోవాడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి దోబుచులాడుతున్నట్లు ప్రజలు గమనిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల వంటి మండలాలో మీరు చేసిన దోపిడి బయటకు తీసి రోడ్డు మీదకు ఈడ్చుకు వస్తామన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులతో కలిసి వస్తాం నువ్వు నిజంగా బీఆర్ఎస్ పార్టీలో ఉంటే కండువ కప్పుకోని మాతో ముందు సాగు లేదంటే చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపాఫిస్‌ను ముట్టడిస్తామన్నారు.

# కొడంగల్ బీజేపీ ఇన్చార్జ్ పున్నం చంద్ లాహోటిని కలిసిన 7వ వార్డు కోసం బీజేపీ అభ్యర్థి కె.మహేష్ బాబు



**కొడంగల్ మున్సిపల్, జనవరి,20(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరుపున 07 వర్డ్ రాజ +చీ కు సంబంధించిన కౌన్సిలర్ గా పోటీ చేయుటకు కొడంగల్ మున్సిపల్ బీజేపీ ఇంచార్జీ పున్నం చాంద్ లాహోటిని కలిసి 7వ వార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి కె. మహేష్ బాబు

# ఘనంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, జనవరి,20(సమయం న్యూస్) :** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని మృగవాని రిసార్ట్లో కొడంగల్ బిఆరచవతీతీచస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి మరియు పలువురు రాజకీయ ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు,యువకులు,సోషల్ మీడియా వారియర్స్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయడం జరిగింది.

# అవగాహన పెంచుకొని ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్-ప్రతిక్ జైన్



**వికారాబాద్ మండలం, జనవరి 20(సమయం న్యూస్)**

ఉద్యానవన పంటల సాగుపై పూర్తిగా అవగాహన పెంచుకొని అధిక దిగబడులతో ఆర్థిక లాభాలతో ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు. వికారాబాద్ మండలం ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో మంగళవారం ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులతో ఉద్యానవన శాఖ అధికారులు, వివిధ బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... ఉద్యానవన పంటలను నాణ్యతతో పండించినట్లయితే అధిక లాభాలను ఆశించవచ్చున్నారు.ఉద్యానవన పంటలకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని, అలాంటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఉద్యానవన పంటలను పండిస్తున్న రైతుల సమస్యలను తెలుసుకోవడానికి అదేవిధంగా రైతుల సూచనలను పరిగణలోకి తీసుకొని రైతులకు కావలసిన అవసరాలు తెలుసుకునేందుకు అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పూలు, కూరగాయలు, పండ్ల తోటల సాగుతో పాటు ఆయిల్ ఫామ్ పంటలు వేసుకునేందుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. రైతులు వివిధ పంటలు వేసిన క్రమంలో అధిక దిగుబడును రావడానికి వ్యవసాయ శాస్త్రజ్ఞులచే శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. చిన్న సన్నకారు రైతులను కూడా గుర్తించి సబ్సిడీలు అందజేసి ఆర్థికంగా బలపడేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వస్తే నర్సరీల ఏర్పాటుకు సబ్సి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు మార్కెటింగ్ చేసుకునేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ స్థలానికి కేటాయించలేని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, మార్కెటింగ్, రైతు బజార్ సమస్యలను పరిష్కరిస్తానని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు నాణ్యమైన వంగడాలు అందించేలా అదేవిధంగా ఏ ఏ సమయాల్లో పంటలకు ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడి అధిక దిగుబడులు పొందే విధంగా ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కొత్త గడి, ఎర్రవల్లి, మదనపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటలను అధికారులు, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా వికారాబాద్ లో గల పట్టుదార పరిశ్రమ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, సర్పంచులు సయ్యద్ రబ్బాన్, బిల్లపాటి విజయలక్ష్మి, పట్టు పరిశ్రమ ఎడి నాగరత్న, ఉద్యానవన అధికారులు కమల, డాక్టర్ సురేంద్రనాథ్, యమున లు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

-- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట, జనవరి,20(సమయం న్యూస్) :** నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు తగిన మందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు.మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం పై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల టార్గెట్ గురించి మండలాల వారీగా వివరాలను హౌసింగ్ ఏ. ఈ లను అడిగి తెలుసుకున్న కలెక్టర్ గడువులోపు నిర్మాణాలను పూర్తి చేయించే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా బాధ్యతగా ఉండి నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు.నిర్మాణాలు పూర్తయితే వచ్చే సంవత్సరానికి మళ్ళీ ఇండ్ల నిర్మాణాల టార్గెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఇండ్ల నిర్మాణాలలో మన జిల్లా ఇది వరకు రాష్ట్రంలో నే ముందు వరసలో ఉన్నదని కానీ ఇప్పుడు నిర్మాణాలు తగ్గడంతో వెనక బడిందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.జిల్లాలోని 13 మండలాలకు ఇదివరకు 5 మంది మాత్రమే హౌసింగ్ ఏ. ఈ లు ఉండేవారిని, ఇప్పుడు కొత్తగా మరి కొందరు ఏ.ఈ.లు జిల్లాకు వచ్చి విధుల్లో చేరారని చెప్పారు. ఏ. ఈ. లు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని గ్రామాల వారీగా ఇండ్ల నిర్మాణాల లక్ష్యాన్ని సాధించాలన్నారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. వేసవి సమీపిస్తున్నం దున ఉపాధి హామీ పథకం లక్ష్య సాధనకు తగిన ప్రణాళిక ను రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అమలు కూడా జిల్లా ఆశాజనకంగా లేదని, ఉపాధి పనుల్లో వేగం పెంచాలని మండలాల వారీగా పనుల వివరాలపై డీఆర్డీడీవో మొగులప్ప తో సుదీర్ఘంగా చర్చించారు.చివరగా విద్యా శాఖ కు సంబంధించిన ఉల్లాస్ పథకం అమలు తీరు గురించి డీఈఓ గోవిందరాజులుని అడిగి తెలుసుకున్న కలెక్టర్ 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులైన వారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, కీలక జీవిత నైపుణ్యాలు (ఆర్థిక, డిజిటల్, చట్టపరమైన,ఆరోగ్య సంరక్షణ), వృత్తి నైపుణ్యాలు మరియు కొనసాగింపు విద్యతో సాధికారత కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డిఆర్డిఓ మొగులప్ప, ఎంపీడీవోలు, డీ పీ ఎం లు, ఏ పీ ఎం లు, హౌసింగ్ ఏ.ఈ.లు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

- చల్లా నర్సింహారెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు
- ప్రధాని మోదీ దిష్టి బొమ్మ దహనం



**చేవెళ్ల, జనవరి 20:( సమయం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం విబిజీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర టీయుఎఫ్ఐడీసీ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మీనాక్షి నటరాజన్, పిలుపుమేరకు, సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో మంగళవారం చేవెళ్ల మండల పధిరిలోపి ఆలూరులో చేవెళ్ల నియోజవకర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రధాని నరేంద్రమోదీ దొష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక భద్రతా పథకమైన ఉపాధి హామీని నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. కరువు కాలంలో పేదల కడుపు నింపే ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదని, అటువంటి చట్టం పేరు మార్చి, నిబంధనలు కఠినతరం చేసి పేదలకు పని లేకుండా చేయాలని కేంద్రం చూస్తోందని మండి పడ్డారు. ముఖ్యంగా కూలీ నిధుల భారాన్ని రాష్ట్రాలపై వేయడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, జిల్లా మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ళ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి, సీనియర్ నాయకులు వసంతం, సిద్దేశ్వర, చేవెళ్ళ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , వీరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, వివిద మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పన కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపల్ పరిధిలో రోడ్లు,



**పరిగి మున్సిపల్, జనవరి,20(సమయం న్యూస్) :** మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలో నగర అభివృద్ధి నిధుల ద్వారా 20కోట్ల రూపాయలతో మున్సిపల్ లో నూతనంగా కలిసిన గ్రామపంచాయతీలకు మరియు ఇతర మున్సిపల్ వార్డులలో సిసి రోడ్లుఅండర్ గ్రౌండ్ డ్రైనేజీలు మరియు పార్కుల అభివృద్ధి గురించి 20కోట్ల రూపాయలతో పనులకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ ఆర్ మాట్లాడుతూ... పరిగి పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని 20 కోట్ల రూపాయలతో పరిగి మున్సిపాలిలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా ఉండేటట్టు కల్పన చేస్తామని తెలిపారు.అదేవిధంగా పరిగి పట్టణంలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని నూతన 27 కోట్ల రూపాయలతో హాస్పిటల్ నిర్మాణం మరియు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇలాంటి ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జడేజా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకుంటున్నాడా?

భారత్ క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకరిగా ఉన్న రవీంద్ర జడేజా కెరీర్ ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నట్టు కనిపిస్తోంది. గత దశాబ్దం కాలంగా మూడు ఫార్మాట్‌లలో టీమ్ ఇండియాకు వెన్నెముకగా నిలిచిన ఈ సౌరాష్ట్రస్టార్ తాజాగా తన రిటైర్మెంట్‌పై చేసిన వ్యాఖ్య సంచలనంగా మారుతున్నాయి. ఇటివల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో జడేజా ప్రదర్నఆశించిన స్థాయిలో లేదు. ఆల్‌రౌండర్‌గా జట్టులో తన ప్రాధాన్యతను నిరూపించుకోవాల్సిన చోట ఆయన విఫలమయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోవడం, అలాగే బ్యాటింగ్‌లో మూడు ఇన్నింగ్స్‌లు ఆడి కనీసం 30 పరుగులు కూడా చేయలేకపోవడం అభిమానులను, విశ్లేషకులను విస్మయానికి గురి చేసింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఒక వీడియో విపరీతంగా వైరల్ అవుతుంది. అందులో రవీంద్ర జడేజా, వికెట్ కీపర్ బ్యాట్ రిషబ్ పంత్ ఒక కార్యక్రమంలో పాల్గొని సరదాగా ముచ్చటించారు. ఆ సమయంలో వారిద్దరినీ మీరు ఎప్పుడైనా సినిమాల్లో నటించాలని అనుకున్నారా అని ప్రశ్నించగా పంత్ సమాధానమిస్తూ.... నేను ఇంకా దాని గురించి ఆలోచించలేదు. నన్ను క్రికెట్ ఆడనివ్వండి, జడేజా భాయ్ గురించి నాకు తెలియదు. అని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి జడేజా స్పందిస్తూ నవ్వుతూనే ఒక బాంబు పేల్చారు. అంటే నా సమయం అయిపోయిందని పరోక్షంగా చెబుతున్నాడు అని జడేజా వ్యాఖ్యానించారు. పైకి ఇది నవ్వుతూ అన్న మాట అయినప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రస్థానం ముగింపు దశకు చేరుకుదని సంకేతాన్ని ఆయన ఇచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే 2024 టీ 20 ప్రపంచ కప్ తర్వాత జడేజా టీ 20 ఇంటర్నేషనల ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అతను ప్రస్తుతం ఆయన కేవలం టెస్టు, వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. జడేజా తర్వాత వాషింగ్టన్ సుందర్ లేదా అక్షర్ పటేల్‌లలో ఒకరు వన్డేలలో అతని స్థానంలో రావచ్చు. అయితే, ఇద్దరు ఆటగాళ్లు చాలా కాలంగా భారతదేశం కోసం వన్డే క్రికెట్ ఆడుతున్నారు. అక్షర్ ఇప్పటివరకు 71 వన్డేలు, వాషింగ్టన్ 29 వన్డే మ్యాచ్‌లు ఆడారు.

### జడేజా కోహ్లీని చూసి నేర్చుకోవాలి: అశ్విన్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తరహాలో జడేజా తన ఆటను మెరుగుపర్చుకోవాలని సూచించాడు. ఆటలో కొత్త ప్రయోగాలు చేయాలని జడేజాకు తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, కానీ అతను తన బౌలింగ్ శైలిని మార్చుకోడని చెప్పాడు. కొన్నేళ్లుగా బ్యాటింగ్, బౌలింగ్‌లో నిలకడగా రాణిస్తుండటంతోనే జడేజా ఇలా మొండిగా తయారయ్యాడని తెలిపాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో జడేజా దారుణంగా విఫలమయ్యాడు. బ్యాటింగ్‌లో తీవ్రంగా నిరాశపర్చిన జడేజా బౌలింగ్‌లో ఒకే ఒక్క వికెట్ తీసాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. అతని వైఫల్యం టీమిండియా విజయవకాశాలను ప్రభావితం చేసింది. ఈ సిరీస్‌లో 2 1తో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ క్రమంలోనే తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా జడేజా గురించి మాట్లాడిన అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'జడేజాకు తాను నమ్మే కొన్ని బలాలు ఉన్నాయి. అతను తన బలాలకు మించి ఏమి చేయడు. కాస్త నెమ్మదిగా.. భిన్నంగా బౌలింగ్ చేయాలని సూచించినా పట్టించుకోడు. ఎందుకంటే జడేజా తన బలాలను నమ్ముకొనే బౌలింగ్ చేస్తాడు. అతని బలాలే కొన్నిసార్లు బలహీనతలుగా మారుతున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ మూడు విభాగాల్లో అతనికి ఉన్న నైపుణ్యం అసాధారణం. కానీ కొత్త ప్రయోగాలు చేయడు. నెట్స్‌లో క్యారమ్ బాల్స్ వేస్తాడు, కానీ మ్యాచ్‌లో మాత్రం ప్రయత్నించడు. లెజెండ్ అయిన జడేజాకు కోల్పోయేదేమీ లేదు. కొంచెం ఫంకీగా ఆడితే చూడాలని ఉంది. అతను నిరూపించుకోవాల్సింది కూడా ఏం లేదు. ఎప్పటికీ జడేజా దిగ్గజమే. విరాట్ కోహ్లీలా జడేజా కూడా తన ఆటను మెరుగుపర్చుకోవాలి. కోహ్లీ ప్రస్తుతం ఎలాంటి చింత లేకుండా ఆడుతున్నాడు. ఈ ప్రపంచానికి తానే రాజును అన్నట్లు ఆటను ఆస్వాదిస్తున్నాడు. అందుకే అతను ఇంత బాగా రాణిస్తున్నాడు. జడేజాకు ఇది సవాల్‌తో కూడిన సమయం. అక్షర్ పటేల్ అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్దంగా ఉన్నాడు. జడేజా వన్డేల్లో ఎన్నో గొప్ప ప్రదర్శనలు చేశాడు. కానీ ఇప్పుడు చర్చంతా అతని బ్యాటింగ్ చుట్టూనే తిరుగుతోంది. స్పిన్నర్లపై తక్కువ స్ట్రైక్ రేట్ గురించి మాట్లాడుతున్నారు. అయితే ఇప్పుడే ఎవరి భవిష్యత్తుపై తీర్పు ఇవ్వడం తొందరపాటు అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# తిలక్ వర్మ ప్లేస్‌లో ఆడేది ఎవరు?

**నేటినుండి విండీస్‌తో భారత్ తొలి టీ20 మ్యాచ్**

**జట్టులో కొన్ని కీలక మార్పులకు అవకాశం**

**జట్టులోకి రానున్న శ్రేయస్ అయ్యర్**



వన్డే సిరీస్‌ను కోల్పోయిన కసిలో ఉన్న టీమిండియా, ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లో కివీస్‌ను దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా బుధవారం (జనవరి 21) రాత్రి 7 గంటలకు తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం కానుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ గాయం కారణంగా ఈ సిరీస్‌లోని మొదటి మూడు మ్యాచ్‌లకు దూరం కావడం భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ. అతనికి ఆపరేషన్ జరగడంతో, అతని స్థానంలో వెటరన్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో ఉన్న ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. సుదీర్ఘ కాలం తర్వాత జట్టులోకి వచ్చిన ఇషాన్ కిషన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడిస్తారా లేక శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. అయ్యర్ ప్రస్తుతం వరల్డ్ కప్ జట్టులో లేనందున, బ్యాకప్ ప్లేయర్‌గా అతన్ని పరీక్షించే అవకాశం ఉంది. ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతో కలిసి సంజూ శాంసన్ వచ్చే అవకాశం ఉంది. వికెట్ కీపర్ బాధ్యతలతో పాటు ఓపెనర్‌గా సంజూ తన మార్క్ చూపించాల్సి ఉంది. వన్డేల్లో వైఫల్యాలు చవిచూసిన సూర్యకుమార్ యాదవ్, తనకు ఇష్టమైన టీ20 ఫార్మాట్‌లో మళ్ళీ ఫామ్ అందుకోవాలని చూస్తున్నాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దూబేలు జట్టుకు బలాన్ని ఇస్తున్నారు. ఇక ఫినిషర్ పాత్రలో రింకూ సింగ్ మరోసారి తన పవర్ చూపించడానికి సిద్ధమయ్యాడు. బౌలింగ్ విషయానికి వస్తే.. జస్ప్రీత్ బుమ్రా నాయకత్వంలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణాలు పేస్ బాధ్యతలు మోయనున్నారు. నాగ్‌పూర్ పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది కాబట్టి, వరుణ్ చక్రవర్తి ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగడం ఖాయం. మరో స్పిన్ ఆప్షన్‌గా రవి బిష్ణోయ్ లేదా కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని ఎంచుకోవాల్సి ఉంటుంది. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, ఈ టీ20 సిరీస్‌ను విజయంతో ప్రారంభించి వరల్డ్ కప్ ముందర ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.

# ఫ్యాన్స్‌ను నిరాశపరుస్తున్న గంభీర్ కోచింగ్



టాలెంటెడ్ ఆటగాళ్లు, ఎంతో అనుభవం ఉన్న సీనియర్లతో కళకళలాడే భారత జట్టుకు ఇప్పుడు కాలం కలిసి రావడం లేదు. ముఖ్యంగా గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి టీమచవతీతీచండియా ఊహించని రీతిలో ఘోరమైన ఓటములను చవిచూస్తోంది. మొన్న ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్ చేతిలో 41 పరుగుల తేడాతో ఓడిపోవడమే దీనికి నిదర్శనం. విరాట్ కోహ్లీ సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. గంభీర్ హయాంలో భారత్ ఎదుర్కొన్న ఆ 5 చేదు జ్ఞాపకాలు ఏంటి అనే వివరాల్లోకి వెళితే..టీమచవతీతీచండియా చరిత్రలోనే న్యూజిలాండ్ జట్టు మన దేశానికి వచ్చి వన్డే సిరీస్ గెలవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1988 నుంచి 2023 వరకు కివీస్ టీమ్ భారత్‌లో ఏడు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడితే ఏడింటిలోనూ ఓడిపోయింది. కానీ ఈసారి మాత్రం వారు 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుని గంభీర్ కోచింగ్‌లో భారత్‌కు మొదటి దారుణమైన పరాభవాన్ని మిగిల్చారు. అసలు ఇలాంటి రీతిలో సిరీస్ చేజారుతుందని ఎవరూ ఊహించలేదు. జట్టు మంచి ఫామ్‌లో ఉన్నట్లు అనిపిస్తున్నా ఫలితం మాత్రం దారుణంగా ఉంటోంది. నవంబర్ 2024లో న్యూజిలాండ్ జట్టు భారత్‌లో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. కనీసం మూడు మ్యాచులు ఉన్న టెస్ట్ సిరీస్‌లో భారత్ తన సొంత గడ్డపై వైట్‌వాష్ అవ్వడం ఇదే తొలిసారి. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో భారత్ కేవలం 46 పరుగులకే ఆలౌట్ అవ్వడం కూడా గంభీర్ హయాంలోనే జరిగింది. టాప్ ప్లేయర్స్ అందరూ ఒకేసారి ఫామ్ కోల్పోవడం కూడా పెద్ద షాక్ అనే చెప్పాలి. బ్యాటింగ్ లైనప్‌లో క్లారిటీ లేకపోవడం ఈ పరాభవానికి ప్రధాన కారణమని కొందరు సీనియర్లు కామెంట్ చేశారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన రెండు ఎడిషన్లలోనూ భారత్ ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచింది. కానీ గంభీర్ కోచ్‌గా ఉన్నఈ సమయంలో 2027 డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దాదాపు దూరమైంది. న్యూజిలాండ్‌తో జరిగిన 3-0 ఓటమి, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం వల్ల భారత్ ఫైనల్ ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పుడు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 48.15 పాయింట్ పర్సెంటేజీతో ఆరో స్థానంలో ఉంది. ఇకపై భారత్ ఇంకా తొమ్మిది టెస్టులు (శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5) ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌ల్లో వరుస విజయాలు నమోదు చేస్తే 74.07 పర్సెంటేజీకి చేరుకుంటుంది. అప్పుడు ఫైనల్ చేరేందుకు అవకాశాలు ఉ ంటాయి. కానీ ఇది జరగడం అంత సులభం కాదు! అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు డిమాండ్ పెరుగుతున్న క్రమంలో టీమచవతీతీచండియా నుంచి ఇలాంటి ప్రదర్శన ఫ్యాన్స్‌ను నిరాశపరిచింది. ఆగస్టు 2024లో శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 2-0తో కోల్పోయింది. గత 27 ఏళ్లలో శ్రీలంక చేతిలో భారత్ ద్వైపాక్షిక వన్డే సిరీస్ ఓడిపోవడం ఇదే మొదటిసారి. అంతకుముందు 1997లో శ్రీలంక చేతిలో ఓడిపోయిన భారత్, ఆ తర్వాత వరుసగా 13 సిరీస్‌లలో ఓటమి లేకుండా దూసుకుపోయింది. కానీ గంభీర్ రాకతో ఆ రికార్డు బ్రేక్ అయ్యింది. శ్రీలంక ఇతర చిన్న జట్లతో ఓడిపోతున్న సమయంలో భారత్‌ను ఓడించడం పెద్ద షాక్ అనే చెప్పాలి. గడిచిన పదేళ్లలో భారత్ ఒక్కసారి కూడా ఆస్ట్రేలియా చేతిలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీని కోల్పోలేదు. 2018-19 అలాగే 2020-21 లో ఆస్ట్రేలియా గడ్డపైనే వారిని ఓడించి వరుసగా నాలుగుసార్లు ట్రోఫీని నిలబెట్టుకుంది. అయితే 2024-25 లో గంభీర్ కోచింగ్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్ 3-1తో సిరీస్‌ను కోల్పోయి, పదేళ్ల తర్వాత ట్రోఫీని ప్రత్యర్థికి అప్పగించింది. గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత జట్టులో ఆ దూకుడు తగ్గిందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఈ ఐదు ఘోర పరాభవాలు కూడా జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. మరి రాబోయే టీ20 వరల్డ్ కప్, వన్డే వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీల్లోనైనా టీమచవతీతీచండియా ఈ చేదు జ్ఞాపకాలను చెరిపేస్తుందో లేదో వేచి చూడాలి.


# గంభీర్ తప్పిదం వల్లే ఘోర ఓటమి

### వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయం ఎదురైందని వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానే అన్నాడు. జట్టులో తరుచూ మార్పులు చేయడం టీమిండియా ఓటమిని శాసించిందని అభిప్రాయపడ్డాడు. న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో టీమిండియా కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ గెలిచిన టీమిండియా.. తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. 38 ఏళ్ల తర్వాత భారత గడ్డపై న్యూజిలాండ్ తొలి వన్డే సిరీస్ గెలిచింది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు మేనేజ్‌మెంట్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ పరాజయంపై మాట్లాడిన రహానే.. టీమిండియా ఓటములపై బరాబర్ ప్రశ్నలు వస్తాయని తెలిపాడు. 'జట్టు ప్రదర్శనపై కచ్చితంగా కఠినమైన ప్రశ్నలు ఎదురవుతాయి. భారత్ గత 9 వన్డేల్లో ఐదు ఓడిపోయింది. అందుకు కారణం.. జట్టులో అతిగా మార్పులు చేయడం. అందుకే మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు తమ స్థానాలపై భరోసా కావాలని చెబుతున్నా. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు సిద్ధమవుతున్నప్పుడు మేనేజ్‌మెంట్ నుంచి ఆటగాళ్లకు భద్రతతో పాటు స్పష్టత అవసరం. ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో కొందరు ఆటగాళ్లను ఆడించాలనుకున్నప్పుడు.. ఆ విషయంలో వారికి స్పష్టత ఉ ండాలి. ఓటములు ఎదురైనప్పుడు ప్రశ్నలు వస్తాయి. అది చాలా సహజం. ఎందుకంటే అభిమానులు భారత క్రికెట్‌తో అంతగా ముడిపడి ఉంటారు. భారత బాగా ఆడాలని, మ్యాచ్ గెలవాలని, సిరీస్ గెలవాలని కోరుకుంటారు. ముఖ్యంగా భారత్‌లో ఆడుతున్నప్పుడు ఓటమిని ఏ మాత్రం సహించరు. న్యూజిలాండ్‌ది ఏ టీమ్? బీ టీమ్ కావచ్చు. కానీ భారత్ సునాయసంగా 3-0తో ఈ సిరీస్ గెలుస్తుందని అంతా భావించాం. భారత జట్టుపై అంతలా అంచనాలు ఉన్నాయి. కానీ న్యూజిలాండ్ ఆడిన తీరు అద్భుతం. భారత్ కేవలం ప్రక్రియను నమ్ముకోవాలి. మరో ఆరు నెలల వరకు భారత్‌కు వన్డే సిరీస్ లేదు. జట్టును తిరిగి సిద్ధం చేసుకోవడానికి మేనేజ్‌మెంట్ ఈ సమయాన్ని ఉపయోగించుకోవాలి. టీ20 ప్రపంచకప్ తర్వాత కూడా ఖాళీ సమయం లభించనుంది. సరైన ఆటగాళ్లను ఎంచుకోవడంతో పాటు కాంబినేషన్‌ను కనుగోవడం, ఆటగాళ్లకు మద్దతుగా నిలవడం కీలకం.'అని రహానే చెప్పుకొచ్చాడు.

# స్టేడియంలో చెలరేగిన మంటలు.. ప్రాణభయంతో పరుగులు తీసిన జనం!

ఆస్ట్రేలియాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్‌లో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (జనవరి 20) పెర్త్ వేదికగా పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్స్ మధ్య క్వాలిఫైయర్ మ్యాచ్ జరుగుతుండగా, స్టేడియంలోని ఒక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెర్త్ ఆప్టస్ స్టేడియం భవనానికి బయటి వైపు ఉన్న ఒక గది నుంచి నల్లటి పొగ భారీగా ఆకాశంలోకి వ్యాపించడంతో స్టేడియంలో ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే ఈ ఘటన జరగడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పెర్త్ స్కార్చర్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో స్టేడియం భవనం నుంచి పొగ రావడం టీవీ స్క్రీన్లపై స్పష్టంగా కనిపించింది. వెంటనే అప్రమత్తమైన స్టేడియం సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక దళం అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం స్టేడియం బయటి గదిలో జరగడంతో ప్రాణనష్టం తప్పింది. ఆటగాళ్లకు లేదా ప్రేక్షకులకు ఎటువంటి హాని కలగలేదు. కాసేపు గందరగోళం నెలకొన్నప్పటికీ, మంటలు అదుపులోకి రావడంతో మ్యాచ్‌ను యథావిధిగా కొనసాగించారు. అయితే, ఇటీవల సౌతాఫ్రికాలో జరిగిన ఎస్ఏ20 మ్యాచ్ సందర్భంగా స్టేడియం పార్కింగ్‌లో మంటలు రావడం, ఇప్పుడు బిగ్ బాష్‌లో ఇలా జరగడం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ క్వాలిఫైయర్ పోరులో పెర్త్ స్కార్చర్స్ బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 30 బంతుల్లో 49 పరుగులతో మెరుపులు మెరిపించినప్పటికీ, మిగిలిన వారు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరారు. కెప్టెన్ ఆష్టన్ టర్నర్ 29 పరుగులు చేయగా, పర్త్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 147 పరుగులు మాత్రమే చేయగలిగింది. సిడ్నీ సిక్సర్స్ బౌలర్లు మిచెల్ స్టార్క్, బెన్ ద్వార్షుయిస్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పర్త్ జట్టును కట్టడి చేశారు. స్టేడియంలో మంటల టెన్షన్ ఉన్నప్పటికీ, మైదానంలో ఆట మాత్రం రసవత్తరంగా సాగింది.



# ఆలోచింప చేసే అద్భుత సినిమా దండోరా

## సినిమాను చూసి మెచ్చుకున్న ఎన్టీఆర్



తెలుగులో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు ప్రశంసలు అందుకున్న 'దండోరా' సినిమాపై అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రశంసల వర్షం కురిపించాడు . ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'ఇప్పుడే దండోరా సినిమా చూశాను. ఇది ఎంతో లోతైన, శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే చిత్రం. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, బిందు మాధవిలు తమ నటనతో సినిమా ఆద్యంతం అద్భుతంగా రాణించారు. ఇంతటి బలమైన రచనతో, మన మూలాలకు దగ్గరగా ఉండే కథను ఎంతో చక్కగా తెరకెక్కించిన దర్శకుడు మురళీ కాంత్ గారికి నా హ్యాట్సాఫ్. ఇలాంటి గొప్ప ప్రయత్నాన్ని ప్రోత్సహించి, నిర్మించిన రవీంద్ర బెనర్జీ గారికి అభినందనలు. ఈ గొప్ప చిత్రంలో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అంటూ జూనియర్ ఎన్టీఆర్ రాసుకొచ్చాడు. అయితే ఎన్టీఆర్ లాంటి గ్లోబల్ స్టార్ నుంచి ప్రశంసలు అందడంతో చిత్ర యూనిట్ అమితానందంలో మునిగిపోయింది. 'ఎన్టీఆర్ అన్న నా పేరు పలికారు, ఇది నాకు చాలు' అంటూ దర్శకుడు మురళీ కాంత్ భావోద్వేగానికి లోనవ్వగా, నిర్మాత ఇది తమకు అసలైన విజయం అని సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది డిసెంబర్ 25న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. ఎన్టీఆర్ ప్రశంసలతో ఈ సినిమాకు ఒక్కసారిగా విపరీతమైన క్రేజ్ పెరగడమే కాకుండా, ప్రస్తుతం ఇండియాలో అమెజాన్ ప్రైమ్ టాప్-2లో ట్రెండింగ్‌లో నిలుస్తూ రికార్డు సృష్టిస్తోంది.

# బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా




ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

# దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.





# విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా

## హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు





తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్స్ట్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల తర్వాత విజయ్ సేతుపతి కెరీర్‌లో ఈ మణిరత్నం సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లాలా ఎ÷-లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మారుతి తదుపరి ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు



టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మారుతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు, ప్రభాస్‌తో చేసిన ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా సాబ్' అనంతరం ఆయన తదుపరి ప్రాజెక్టుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై తాజాగా ఒక స్పష్టత వచ్చింది, నిజానికి గత కొన్ని రోజులుగా మారుతి ఒక మెగా హీరోతో సినిమా చేయబోతున్నారని, స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. దీనికి తోడు కొన్ని నిర్మాణ సంస్థల పేర్లు, నిర్మాతల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి, ఈ ప్రచారం కాస్తా వైరల్ కావడంతో అభిమానుల్లో అయోమయం నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, మారుతి తదుపరి సినిమా గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలన్నీ కేవలం పుకార్లు మాత్రమే, అవి పూర్తిగా నిరాధారమైనవని, అందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన పీఆర్ టీమ్ ప్రకటించింది, కేవలం క్లిక్ బైట్స్ కోసం లేదా అంచనాల కోసం సృష్టించిన వార్తలుగా వీటిని పరిగణించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మారుతి తన ప్రతి ప్రాజెక్టును చాలా ప్లాన్డ్‌గా అనౌన్స్ చేస్తుంటారు, ఒకవేళ తన తదుపరి సినిమా ఖరారైతే, ఆ వివరాలను ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా, సంబంధిత నిర్మాణ సంస్థల అధికారిక ప్రకటనల ద్వారా వెల్లడిస్తారు అని పేర్కొన్నారు. అనధికారిక మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని షేర్ చేయడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని మారుతి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో సెగలు పుట్టిస్తున్న రాశీ ఖన్నా!

రాశీ ఖన్నా.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. యువత ఫేవరెట్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న ఈ సుందరి.. తొలిసారి 2013లో విడుదలైన 'మద్రాస్ కెఫే' అనే అని హిందీ చిత్రంలో భారత ఇంటెలిజెన్స్ అధికారి విక్రమ్ సింగ్ భార్య రూబీ సింగ్ పాత్ర ద్వారా సినీ రంగా ప్రవేశం చేసింది. రూబీ సింగ్ పాత్రలో నటించడానికి ప్రత్యేకమైన శిక్షణ కూడా తీసుకుంది రాశి ఖన్నా. తెలుగులో తొలిసారి అక్కినేని ఫ్యామిలీ ప్రెస్టేజియస్ మూవీగా నిలిచిన 'మనం' సినిమాలో చిన్న పాత్ర పోషించి తెలుగు తెరకు పరిచయ-ఎమైంది. ఈ ఒక్క పాత్ర ఈమెకు హీరోయిన్గా అవకాశం అందేలా చేసింది. అలా తొలిసారి 'ఊహలు గుసగుసలాడే' అనే సినిమాలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అనే పాత్ర పోషించి తన నటనతో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా హీరోయిన్గా మంచి పేరు దక్కించుకుంది.. ఈ సినిమా తర్వాత వరుసగా జోరు, జిల్, శివం, బెంగాల్ టైగర్, సుప్రీం , హైపర్ , జై లవకుశ, రాజా ది గ్రేట్, శ్రీనివాస కళ్యాణం ఇలా పలు తెలుగు చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇటు తెలుగులోనే కాకుండా అటు తమిళ్లో కూడా వరుస సినిమాలు చేసి మెప్పించింది. ఇకపోతే వరుసగా చిత్రాలు చేస్తోంది కానీ స్టార్ హీరోయిన్ రేంజ్ లో అవకాశాలు అయితే లభించడం లేదు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో హీరోయిన్గా నటిస్తోంది. ఇందులో శ్రీలీల మరో హీరోయిన్గా నటిస్తున్న విషయం తెలిసిందే.. మరోవైపు మరో తెలుగు చిత్రంలో నటిస్తున్న ఈమె అటు హిందీ ' నాగ్జిల్లా: నాగ్ లోక్ కా పెహ్లాకాంద్' అనే హిందీ సినిమాలో కూడా నటిస్తోంది. అంతేకాదు విక్రాంత్ మాస్సే హీరోగా నటిస్తున్న ఒక హిందీ సినిమాలో కూడా అవకాశం దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అలాగే హిందీ వెబ్ సిరీస్ ఫర్జీ 2 లో కూడా రాశిఖన్నా నటిస్తోంది. షాహిద్ కపూర్ తో కలిసి ఈ సీక్వెల్ లో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. అంతేకాదు ఆర్ మాధవన్ తో కలిసి ఒక టైం ట్రావెల్ మూవీ చేస్తున్న ఈమె ఒక పంజాబీ వెబ్ సిరీస్ లో కూడా నటిస్తోంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ఇస్తేమాకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రుల ఆదేశం**

**5 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా**

**ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్ష చేసిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**కడప:** నగరంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. కొప్పర్తి పారిశ్రామికవాడ సమీపంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జాతీయ స్థాయి తబ్లిగి జమాతే ఇస్తేమా నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను మంత్రులు ఆదేశించారు. మంగళవారం మంత్రుల బృందంతో పాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ నచికేత్, వివిధ శాఖల అధికారులతో కలసి ఇస్తేమా నిర్వహణ తుది ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ముస్లింలు తరలివస్తున్నారు. దాదాపు 5 లక్షల పైగా ముస్లింలు ఇస్తేమాకు హాజరవుతారని పేర్కొన్న మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. లక్షలాదిగా తరలివస్తున్న వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అన్ని ప్రభుత్వ శాఖలు ముందుకు సాగాలని మంత్రులు ఎన్ఎండి ఫరూక్, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనలు చేశారు. ఇస్తేమాకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు భద్రతా ఏర్పాట్లు, రవాణా నిర్వహణ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వైద్య శిబిరాలు తదితర అంశాలపై మంత్రులు ఫరూక్, సవితమ్మ, రాంప్రసాద్ రెడ్డిలు అధికార యంత్రాంగానికి పలు సూచనలు చేశారు.

ఇస్తేమాకు తరలి వచ్చే భక్తులు భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, కార్యచరణబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని మంత్రులు ఆదేశించారు. జాతీయ స్థాయి జమాతే తబ్లిగి ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించిన మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, జనవరి 23, 24, 25 తేదీలలో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తెమా" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్ల ను చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని మైనార్టీ సోదరులు ఎంతో నిజాయితీగా, సేవాభావంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, ఇది చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే అతి పెద్ద మైనార్టీ పండుగగా ఈ ఇస్తేమా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారని, ఈ నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ స్థానిక శాసనసభ్యులు పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారనన్నారు. ప్రభుత్వం అన్ని విభాగాల ద్వారా అవసరమైన వసతులు, తాగునీరు, రోడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు ఏర్పాటు చేసిందని. 100 పడకల ఆసుపత్రి, 350 మంది పారిశుధ్య కార్మికులు, బస్సు సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని,మైనార్టీలను గౌరవించే కూటమి ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఇస్తేమా కార్యక్రమానికి ఆంధ్ర, తెలంగాణ నుండి కూడా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు రావడం జరుగుతుందనన్నారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాపు, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ, బ్యారికెట్స్ వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలనన్నారు. ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.25 కోట్లు విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, డిఆరచవతీతీచ విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసి జెడచవతీతీచం శ్రీనివాస మూర్తి, డిపివో రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎనచవతీతీచ రమణ,ఆర్ డబ్ల్యు ఎస్ ఎసచవతీతీచ ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఎసచవతీతీచ చంద్ర శేఖర్, నాయకులు బిటెక్ రవి, అమీర్ బాబు, తదితర అధికారులు, కమిటీ కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు విశాఖ ఉత్సవ్

## లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేసిన అనిత




**విశాఖపట్నం:** విశాఖపట్నం ప్రజలకు, ఎన్డీఏ కూటమికి అవినాభావ సంబంధం ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీనే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో భిన్న వాతావరణం ఉంటుందని తెలిపారు. అనకాపల్లి జిల్లా వైభవం చాలా గొప్పదని చెప్పుకొచ్చారు. ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కర్టెన్ రైజ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో లోగో, టీ షర్ట్, ఈవెంట్ బ్రోచర్స్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనిత, కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి ఎంపీ, ఎమ్మెల్యేలు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత ప్రసంగించారు. ఏకకాలంలో విశాఖపట్నం, అనకాపల్లిలో ఈ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగరం నుంచి శిఖరం వరకు టైటిల్తో.. ఇండియాస్ బి÷-గగెస్ట్ బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వివరించారు. ఏటికొప్పాక బొమ్మలు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయని వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని హోంమంత్రి అనిత సూచించారు. మూడు జిల్లాల్లో విశాఖ ఉత్సవ్ను అద్భుతంగా డిజైన్ చేశారని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి రోజులు ఉన్నాయని తెలిపారు. విశాఖలో యోగా డే గిన్నిస్ రికార్డ్ సాధించిందని వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ గ్రాండ్ సక్సెస్ అవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తాగితే ఆరుకు కాఫీ తాగాలి, తింటే అనకాపల్లి బెల్లం తినాలని.. చూస్తే విశాఖ ఉత్సవ్ను చూడాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు అందాలను మరింత అందంగా చూపించేలానే ప్రయత్నంతో విశాఖ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ ఉత్సవ్ను మూడు జిల్లాల ప్రజలు విజయవంతం చేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్ను దేశంలోనే పెద్ద బీచ్ ఫెస్టివల్గా బ్రాండింగ్ చేస్తున్నామని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. సంక్రాంతి ఘనంగా చేసుకున్నామని అన్నారు. విశాఖ ఉత్సవ్ ఘనంగా నిర్వహించుకోవడానికి అందరూ సహకరించాలని కోరారు. విశాఖ ఉత్సవ్లో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న వంటకాలను విశాఖ ఉత్సవ్లో ప్రోత్సహించాలని పల్లా శ్రీనివాసరావు కోరారు

# ట్రాఫిక్ క్లీయర్‌లో ప్రత్యేక శ్రద్ధ

## కానిస్టేబుల్ జయశాంతికి హోంమంత్రి అభినందన

**అమరావతి:** మహిళా కానిస్టేబుల్ జయశాంతికి ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో గత శనివారం భారీ ట్రాఫిక్ జామ్ అవ్వగా.. దానిని కానిస్టేబుల్ జయశాంతి క్లియర్ చేశారు. ఈ వ్యవహారంపై హోంమంత్రి అనిత స్పందిస్తూ.. ఆమెకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. జయశాంతి లాంటి పోలీసుల వల్ల ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని మంత్రి అనిత తెలిపారు. జయశాంతి కుటుంబం యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు అనిత. ఈ క్రమంలో తాను హోంమంత్రిని కలుస్తానని జయశాంతి చెప్పారు. త్వరలోనే కలుద్దామని హోం మంత్రి చెప్పారు. ఈ సంఘటన మహిళా పోలీసుల సాహసాన్ని, విధి నిర్వహణలో వారి పాత్రను ప్రదర్శించే ఒక మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. కాకినాడలోని కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. సామర్లకోట వద్ద ఓ లారీ సాంకేతిక సమస్య కారణంగా రైల్వే గేట్ సమిపంలో రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు ఐదారు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సమయంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి రంగంపేటకు చెందిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి విధి నిర్వహణలో లేకపోయినా తన బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదం

- నారాయణపేట సీఐ శివశంకర్
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



**నారాయణపేట, జనవరి,20(సమయం న్యూస్):** Arrive Alive' కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద డ్రైవర్లు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న డీటీఓ మెగా గాంధీ మాట్లాడుతూ... రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ రూల్స్ పాటించినప్పుడే ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లు, వాహనదారులతో మద్యం సేవించి వాహనాలు నడపబోమని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై లు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, గాయత్రి, పోలీసులు, ఆర్టీఓ సిబ్బంది, డ్రైవర్లు, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకున్న కొడంగల్ తాజా మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్ దంపతులు



**కొడంగల్ మున్సిపల్,జనవరి,20(సమయం న్యూస్):** మంగళవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టి హారతులు ఇచ్చి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజలకు సేవ చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కొడంగల్ ప్రజలకు సేవలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్ దంపతులు

## ట్రాక్టర్ ను నిర్లక్ష్యంగా నడిపిన అల్లుడు మామా మృతి..

- కొడంగల్ ఎస్సై జీవి.సత్యనారాయణ

**కొడంగల్ మున్సిపల్(మం)జనవరి,20(సమయం న్యూస్):** వ్యక్తిపై ట్రాక్టర్ దూసుకెళ్లిన సంఘటనలో ఐనన్పల్లి గ్రామానికి చెందిన పకిరప్ప (50) మృతి చెందాడు. కొడంగల్ ఎస్సై జీవి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కొడంగల్ మండల పరిధిలోని ఐనన్పల్లి గ్రామానికి చెందిన పకీరప్ప మంగళవారం అల్లుడు ఆనంద్ తో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో కరిగేట పనులు చే స్తున్నారు. పనులు చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ కరిగేటలో ఇరుక్కుపోయింది. ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు బెల్టు అవసరం ఉండగా మామ పకీరప్ప బెల్టును తీసుకొచ్చాడు. కరిగేటలో నుంచి ట్రాక్టర్ ను తీసేందుకు నీటిని తీస్తుండగా అల్లుడు అనంద్ నిరక్ష్యంతో ట్రాక్టర్ ను ఒక్కసారిగా రివర్స్ తీయడం తో పకిరప్ప పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పకీరప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాములమ్మ భర్త పకీరప్ప మృతిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు.

# సహాయ ఉపకరణాలను మంజూరు చేయుటకు నిర్ణయం

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్,సంక్షేమ శాఖ ఇన్ చార్జీ అధికారి శ్రీను

తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ / తెలంగాణదివ్యాంగుల సహకార సంస్థ ద్వారా నారాయణపేట జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సహాయ ఉపకరణాలను మంజూరు చేయుటకు నిర్ణయించబడిందని, అర్హత కలిగిన దివ్యాంగులుhttps://tgobmms.cgg.gov.in వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవలసిందిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, సంక్షేమ శాఖ ఇన్ ఛార్జ్ అధికారి శ్రీను మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

ఈ నెల 20-01-2026 నుండి 30-01-2026 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా మాత్రమేస్వీకరించడం జరుగుతుందనిదరఖాస్తుదారులు పూర్తి అవగాహనతో, జాగ్రత్తగా తమ అర్హతలకు అనుగుణంగా దరఖాస్తుచేసుకోవాలని ఆయన సూచించారు. 2024 - 25 సంవత్సరానికి నారాయణపేట జిల్లాకు కేటాయించిన పరికరాల వివరాలు:. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు - 14.

ల్యాబ్ ట్యాప్ - 8,

ట్యాబ్లు - 9,

5జి స్మార్ట్ ఫోన్ -- 2.

ఈ పరికరాలకు దరఖాస్తు చేసుకున్న వారిని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి అర్హతలను పరిశీలించి ఎంపిక చేపడుతుందని, ఇతర వివరాల కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళ, శిశు, దివ్యాంగుల,

వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ, నారాయణపేట జిల్లా, అన్ని కార్యాలయ పనివేళల్లోసంప్రదించాలని ఆయన సూచించారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు.. అప్రమత్తతే రక్షణ

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి:** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. ఈమేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ ఇటీవల కాలంలో చోటుచేసుకున్న వివిధ సైబర్ మోసాలను ఉదహరిస్తూ, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను, ఇటీవల జరుగుతున్న ప్రధాన సైబర్ మోసాలను ఆయన వివరించారు. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, లోన్ యాప్స్, కేవైసీ అప్‌డేట్,లింక్స్ వంటి మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ సంస్థలు లేదా బ్యాంకులు ఎప్పుడూ వీడియో కాల్స్ చేసి డబ్బులు అడగవని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దని అన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు కానీ, ఓటీపీలు కానీ ఎవరికీ చెప్పవద్దని, సోషల్ మీడియాలో వచ్చే అనవసరపు ప్రకటనలు, పార్ట్-టైమ్ ఉద్యోగాల ఆఫర్లను నమ్మవద్దని అన్నారు. వీడియో కాల్స్ మాట్లాడేటప్పుడు ముఖం చూపించకుండా బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటి గంట లోనే స్పందించాలని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలందరూ సైబర్ భద్రతా నియమాలను పాటిస్తూ, సైబర్ నేర రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దడంలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సే నో టు డ్రగ్స్-డ్రగ్స్ వద్దు బ్రో

### డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు




**నర్సీపట్నం:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు నర్సీపట్నంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టారు." సే నో టు డ్రగ్స్ -- డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో మంగళవారం అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, పెదబొడ్డేపల్లి జంక్షన్, చోడవరం రోడ్డు మొదలైన ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ షేక్ గఫూర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి సి ఎం ఆర్ జ్యువెల్లరీ సంస్థ సామాజిక బాధ్యతగా సహకారం అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. యువతను డ్రగ్స్ ముప్పు నుంచి కాపాడడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని, మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం లభిస్తే పోలీసులకు వెంటనే తెలియజేయాలని పట్టణ సిఐ గఫూర్ ప్రజలను కోరారు.

# తహసీల్దార్ ప్రసాద్ ఆకస్మిక మృతి

### విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో అకాల మరణం

### రెవెన్యూ శాఖలో విషాదఛాయలు



**కొయ్యూరు:** మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎల్.వి. ప్రసాద్ మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురైన ఆయనను వెంటనే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయంలో సుదీర్ఘకాలం సేవలందించిన ప్రసాద్, పదోన్నతిపై గొలుగొండ మండలంలో కొంతకాలం పనిచేశారు. అనంతరం ఇటీవలే అల్లూరి జిల్లా కొయ్యూరు మండలానికి బదిలీపై వచ్చి తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. మృదుస్వభావం కలిగిన వ్యక్తిగా రెవెన్యూ శాఖలో మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రసాద్ మృతి వార్తతో ఆశాఖలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా తహసీల్దార్ ప్రసాద్ మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన అకాల మరణం తీరని లోటని పేర్కొన్నారు.

# సరైన అవగాహనతోనే సైబర్ నేరగాళ్లకు కళ్లెం

### ఆశ, భయం.. సైబర్ నేరగాళ్ల వలకు చిక్కేలా చేస్తాయి

### అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్.శ్రీనివాస్



**విజయవాడ:** ప్రజల కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్లు గద్దల్లా తన్నుకుపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సరైన అవగాహన ద్వారానే సైబర్ నేరగాళ్లకు కళ్లెం వేయొచ్చని విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నగరంలోని ఏపీ స్టేట్ గెస్ట్ హౌజ్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో సైబర్ నేరాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఒకవైపు మనం ఎన్నో సౌకర్యాలు పొందుతున్నాం.. ఇదే సమయంలో మరోవైపు సాంకేతికత ఆసరాతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడం, సురక్షితంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించే విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనుమానాస్పద లింక్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆశ, భయం.. ఈ రెండే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకునేందుకు కారణమవుతాయని.. అందువల్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సైబర్ నేరాలకు సంబంధించిన ఉదాహరణలు, ఇప్పటికే నమోదైన కేసులతో సహా వివరించి, ఎలా మోసాలు జరుగుతున్నాయో స్పష్టంగా తెలియజేశారు. డిజిటల్ అరెస్టులు, ఏసీబీ అధికారులమంటూ వచ్చే ఫేక్ కాల్స్ తదితరాలపైనా అవగాహన కల్పించారు. ఒకవేళ ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, గోల్డెన్ అవర్‌లో టోల్ ఫ్రీ నంబర్ (1930) ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా పోలీస్ వెబ్సైట్ లోని సమాచారాన్ని కూడా పొంది, సరైన అవగాహనతో సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణ పొందాలన్నారు. సైబర్ నేరాలపై కేవలం వ్యక్తిగతంగా కాకుండా, బంధువులు, స్నేహితులు, సహోద్యోగులతో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఐ ఎన్. శ్రీనివాస్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎసచవతీతీచ బీడబ్ల్యూ దాసన్, డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, అడిషనల్ పీఆర్‌వో కె.రవి, ఏవీ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల డీసీవో ఎ.మురళీకృష్ణ, భూ సేకరణ కోర్టు రిజిస్ట్రార్ ఎన్.సూర్యనారాయణ, ఐ అండ్ పీఆర్, డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో కర్ణాటక ఉన్నతస్థాయి అధ్యయన బృందం పర్యటన



**విజయవాడ:** కన్నడ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ కేఎం గాయత్రి సారథ్యంలోని ఎనిమిది మంది సభ్యులతో కూడిన కర్ణాటక ఉన్నతస్థాయి అధ్యయన బృందం జిల్లాలో పర్యటించింది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ భాష, సాంస్కృతిక శాఖతో పాటు మైనారిటీ శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృంద సభ్యులు కలిశారు. కర్ణాటకలో ద్రావిడ భాష తుళును రెండో అధికారిక భాషగా గుర్తించాలనే సంకల్పం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో ద్వితీయ భాషగా ఉర్దూ అమలు తీరును అధ్యయనం చేసేందుకు ఈ బృందం పర్యటించింది. విద్యా రంగంతో పాటు పంచాయతీలు, పోలీస్ స్టేషన్లు ఇలా వివిధ ప్రాంతాల్లో రెండో అధికార భాష అమలు తీరుపై బృందం సమాచారాన్ని సేకరించింది. రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ అధికారులతో పాటు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు బృందానికి అవసరమైన సమాచారాన్ని అందించారు. కలెక్టర్ లక్ష్మీశ... బృందంతో ముచ్చటించి, సందేహాలు నివృత్తి చేశారు. ఈ బృందంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ కన్నడ చైర్ ప్రొఫెసర్ తో పాటు తుళు కమిషన్ చైర్మన్ తదితరులు ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు తెలిపారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఏ పేరు మార్పు కుట్ర పూరితం

### ప్రజల హక్కులపై ప్రత్యక్ష దాడి

### చట్టాన్ని పథకంగా మార్చే ప్రయత్నం రాజ్యాంగ విరుద్ధం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మ దేవదానం



**సూళ్లూరుపేట:** భారతదేశ గ్రామీణ పేదల జీవితాల్లో ఆశాజ్యోతిగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) పేరును మార్చి, దాన్ని జి రామ్ జి అనే కొత్త నామకరణంతో ఒక పథకంగా మలచే ప్రయత్నం జరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మ దేవదానం అన్నారు. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై, ప్రజల హక్కులపై జరిగిన ప్రత్యక్ష దాడి అని ఆయన ఆగ్రహం వ్య చేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఏ ఒక చట్టం అని, ప్రభుత్వం దయాదాక్షిణ్యంగా ఇచ్చే పథకం కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. గ్రామీణ పౌరులకు సంవత్సరానికి కనీసం 100 రోజుల ఉపాధిని హక్కుగా కల్పించే చట్టబద్ధమైన హామీ ఇది. ఈ చట్టాన్ని పథకంగా మార్చడం ద్వారా ప్రజలకు ఉన్న చట్టబద్ధమైన హక్కును తొలగించి, ప్రభుత్వ ఇష్టానుసారం ఇచ్చే సహాయంగా చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవన హక్కు), ఆర్టికల్ 39 (జీవనోపాధి హక్కు) స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ఈజీఏలో మహాత్మా గాంధీ పేరు యాదృచ్ఛికంగా చేరలేదని, గ్రామ స్వరాజ్యం, శ్రమ గౌరవం, స్వయం ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వంటి గాంధీజీ ఆలోచనల సారాంశానికి ప్రతీకగా ఆ పేరు ఉందని కాంగ్రెస్ గుర్తు చేశారు. ఆ పేరును తొలగించడమంటే గాంధీజీ సిద్ధాంతాలను, చారిత్రక సంస్కరణలను ప్రజల జ్ఞాపకాల నుంచి తొలగించే ప్రయత్నమేనని ఆరోపించారు. దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, గ్రామీణ వలసలు, ఉపాధి కొరత వంటి అసలు సమస్యలను పక్కనపెట్టి, పేరు మార్పులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం విచారకరమని కాంగ్రెస్ వ్యాఖ్యానించారు. ఇది పాలనా సంస్కరణ కాదు, కేవలం బ్రాండ్ మార్పు రాజకీయాలు మాత్రమేనని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసే ఏ చర్యనైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేశారు. ఎంజిఎన్ఆర్ఈజీఏ ఒక పథకం కాదని, అది పేదల జీవనాధారం, శ్రమకు గౌరవం, ప్రజాస్వామ్యానికి ప్రతీక అని తుమ్మ దేవదానం పేర్కొన్నారు.

# అపాచీ కంపెనీలో కార్మికుడి అనుమానాస్పద మృతి



**తడ:** అపాచీ కంపెనీలో కార్మికుడు అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపింది. నాయుడుపేట మండలం గొట్టిప్రోలు, తనమాల గ్రామానికి చెందిన దార్ల యుగంధర్ (41) అపాచీ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం కంపెనీలోని ప్లాంట్--బి బాత్రూంలో యుగంధర్ ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం. బాత్రూంలోకి వెళ్లిన తోటి కార్మికులు వేలాడుతున్న మృతదేహాన్ని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే విషయం యాజమాన్యం, పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ రెడ్డిని ఫోన్‌లో వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ "ఈ సంఘటన ఇంకా నా దృష్టికి రాలేదు. విషయం తెలిసిన వెంటనే డెవలప్మెంట్ కమిషనర్, సెజ్ విశాఖపట్నం అనుమతులతో కంపెనీలోకి ప్రవేశించి విచారణ జరిపి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని వెల్లడించారు. ఈ కంపెనీలో వేరే ఇతర కార్మిక వెల్ఫేర్ సమస్యలు ఉన్న మీడియా ద్వారా గాని, నేరుగా నాకు గాని తెలియపరచిన యెడల లోతైన విచారణ జరిపి తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్మికుడి మృతి అనుమానాస్పదంగా ఉండటంతో సహ కార్మికులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం నిజాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు పేర్కొన్నారు.